RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 ‖ సంచిక : 303 ‖ ఆదిలాబాద్ ‖ మంగళవారం, ఏప్రిల్ 29, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12

# రైతులు ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వ సంరక్షకులు

- వ్యవసాయ రంగ అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి పనిచేసింది
- గ్రీన్ రెవల్యూషన్, ఉపాధి హామీ, రైతు రుణమాఫీ, వ్యవసాయ కమిషన్ కాంగ్రెస్ ప్రభుత్వాల చలువే
  దేశ ఆర్థిక నిర్మాణంలో వ్యవసాయ భాగస్వామ్యం తగ్గుతుంది
- కేరళ రాష్ట్ర రైతులు కార్మికుల మహాసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ :** రైతులు మన ఆహార భద్రత, సాంస్కృతిక వారసత్వానికి సంరక్షకులు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన కేరళ రాష్ట్రం కోజీకోడ్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతులు, కార్మికుల మహాసభలో ఆయన ప్రధాన వక్తగా ప్రసంగించారు. తెలంగాణ, కేరళ రాష్ట్రాలలో వ్యవసాయం ఒక జీవన విధానం అన్నారు. అలాంటి వ్యవసాయ రంగం నేడు అకాల వర్షాలు, పెరిగిన పెట్టుబడులు, మార్కెట్ ధరల్లో తీవ్ర హెచ్చుతగ్గులు, మారిన వాతావరణ ప్రభావం వంటి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటుంది అని వివరించారు.భారతదేశ ఆర్థిక నిర్మాణంలో వ్యవసాయ భాగస్వామ్యం క్రమంగా తగ్గుతుంది అన్నారు. 2016లో 17.5% కాగా ప్రస్తుతం అది 14% గా నమోదు అయ్యింది.. అయినప్పటికీ సగం జనాభా వ్యవసాయ రంగం తోనే ముడి వేసుకుని ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో మనం చరిత్రను చూసి నేర్చుకోవాలి, స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ వ్యవసాయ రంగ అభివృద్ధికి కట్టుబడి పని చేసింది అన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వంటి నేతల సారథ్యంలో హరిత విప్లవాన్ని సహకారం చేశారని, అధిక ఉత్పత్తి ఇచ్చే విత్తనాలు, మెరుగైన నీటి పారుదల వ్యవస్థ, ఎరువులు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ చర్యల మూలంగా ధాన్యం ఉత్పత్తి 55 మిలియన్ టన్నుల నుంచి 1978- 79 నాటికి 131 మిలియన్ టన్నులకు పెరిగింది, ఈ పరిణామం కేవలం వ్యవసాయం వృద్ధికే కాదు కాదు గ్రామీణ ఉపాధిని ఆర్థిక శక్తిని బలోపేతం చేసింది అని అన్నారు.

రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు కాంగ్రెస్ విజయం వేసింది, 1965 లో లాల్ బహదూర్ శాస్త్రి మద్దతు వ్యవసాయ ధరల కమిషన్(%ూ్రాజ%)ను స్థాపించారు. ఇందిరా, రాజీవ్ గాంధీ ల కాలంలో వ్యవసాయ ధరల కమిషన్ ను మరింత బలోపేతం చేశారని తెలిపారు. రైతులను స్వతంత్రులను చేసేందుకు రుణమాఫీ అవసరం అన్నారు. 2008లో మన్మోహన్ సింగ్ నేతృత్వంలో యూపీఏ ప్రభుత్వం 71,000 కోట్ల రుణాలను మాఫీ చేసింది, దీని ద్వారా దేశంలో 3.68 కోట్ల మంది రైతులకు ఉపశమనం కలిగిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆశీర్వాదంతోనే ఏర్పడింది అన్నారు. ఇప్పటివరకు ఇరవై ఒక్క వేల కోట్ల రుణాలు మాఫీ చేశాం, రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12,000 పెట్టుబడి మద్దతుగా అందిస్తున్నాం, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా, సన్నధాన్యం సాగుచేసిన రైతులకు క్వింటాలుకు 500 బోనస్, 10,547 కోట్ల విలువైన పంటల సేకరణ వంటి చర్యలు రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టినట్లు వివరించారు. సమాజాన్ని నడిపించేది అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులే అన్నారు. తక్కువ వేతనాలు, రక్షణ లేని పరిస్థితులు వారి జీవితాలను ప్రభావితం చేస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర సమరయోధుల కాలం నుంచి కాంగ్రెస్ కార్మికుల హక్కుల కోసం పోరాడింది అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 16,19, 23, 24, 39, 41, 42, 43, 43 ఏ, 54 కాంగ్రెస్ ప్రభుత్వ ప్రేరణతోనే ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రతి గ్రామస్తునికి 100 రోజుల ఉపాధి హామీని కల్పించింది అన్నారు. ప్రపంచంలోనే ఇది ప్రథమ నిబంధన, ఈ పథకం గ్రామీణుల వేతనాలు పెంచింది, వలసలను తగ్గించింది, వ్యవసాయ రంగానికి తోడ్పాటును అందించింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ఉపాధి, ఆదాయాన్ని స్థిరంగా అందిస్తున్నాం, అసంఘటిత రంగ కార్మికులకు డిజిటల్ నమోదు ద్వారా బీమా, పెన్షన్ వంటి సహకారం అందిస్తున్నట్టు వివరించారు. ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా తెలంగాణ ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఎకరానికి 12,000 ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని వివరించారు. జిగ్ వర్కర్ల హక్కులను గుర్తించి, వారికి ఆరోగ్య భీమా, సామాజిక భద్రత కల్పించే విధానాలను తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తుంది అన్నారు.ప్రతి రైతు అభివృద్ధి ప్రయాణంలో మనం భాగస్వామి కావాలి, ఈ కార్మికుడు ఒంటరిగా ఉండకూడదు, కర్షకుడిని రక్షించండి, కార్మికుడిని కాపాడండి అనే నినాదం ఈ సదస్సుకు ఒక కొత్త దిక్సూచి కావాలి అన్నారు.

కేరళ భూమి సాధారణమైనది కాదు త్యాగాలు, పోరాటలతో పునీతం అయింది అన్నారు. పున్నప్ర, వయలార్ వంటి ప్రజా ఉద్యమాలు వ్యవసాయ కూలీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు మరువలేనివి అన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ ఎప్పుడు రైతు, కార్మికుల వెంట నడిచింది, గాంధీజీ స్వరాజ్య పిలుపు నుంచి కేరళ భూ సంస్కరణల వరకు ఇది స్పష్టం అయ్యింది అన్నారు. గౌరవం అనేది ఒకరు ఇచ్చేది కాదు అది అందరికీ లభించాల్సిన హక్కు అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ ఆంటోని జోసఫ్ ఎమ్మెల్యే సన్నీ జోసెఫ్, డిసిసి అధ్యక్షుడు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## లండన్ లో తప్పిపోయిన నిజామాబాద్ జిల్లా విద్యార్థి స్పందించిన సీఎంఓ

లండన్ లో తప్పిపోయిన తన కుమారుడు నల్ల అనురాగ్ రెడ్డి జాడ వెతికి తెలుసుకుని ఇండియాకు వాపస్ తెప్పించాలని విద్యార్థి తల్లి హరిత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రికి సోమవారం వినతిపత్రం పంపారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన అనురాగ్ విద్యార్థి వీసాపై జనవరిలో లండన్ కు వెళ్ళాడు. యూకే లోని కార్డిఫ్ ప్రాంతంలో ఈనెల 25న సాయంత్రం నుంచి తన కుమారుడు జాడ తెలియకుండా పోయాడని హరిత తన వినతిపత్రం లో తెలిపారు. వెంటనే స్పందించినహొఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ), జిఏడి ఎన్నారై అధికారులతో మాట్లాడారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, లండన్ లోని ఇండియన్ హై కమీషన్ కు లేఖలు రాశారు.



నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కె. రామకృష్ణారావు

# శక్తి మనదే...స్ఫూర్తి మనదే

## మహిళా శక్తికి తిరుగులేదన్న మంత్రి సీతక్క

### -ఘనంగా జరిగిన టీసిఇఐ - స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 ప్రధానోత్సవం



హైదరాబాద్, ఏప్రిల్ 28, 2025: మహిళలు తలచుకుంటే అసాధ్యాలు కూడా సులభ సాధ్యాలవుతాయని, అందుకు ఎందరో మహిళల విజయాలు మన కళ్ల ముందే నిదర్శనంగా నిలుస్తున్నాయని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా%-% శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క అన్నారు. తెలంగాణ చాంబర్ ఆఫ్ ఇవెంట్స్ ఇండస్ట్రీ (టీసిఇఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్టాత్మక 7 ఎడిషన్ స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కార్యక్రమం సోమవారం మాధాపూర్‌లోని హెచ్ఐసిసిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీతక్క స్త్రీ శక్తి అవార్డుల ప్రధానోత్సవాన్ని ప్రారంభించారు. స్త్రీ శక్తి అవార్డులకు ఎంపికైన వారికి అవార్డులను బహుకరిస్తూ మంత్రి సత్కారం చేశారు. మహిళ సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను, ముఖ్యంగా 'ఇందిరా మహిళ శక్తి పథకం' వంటి వాటి గురించి ప్రస్తావించారు. మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు అన్ని విధాలుగా తాము ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రత్యేక ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక సృజనాత్మక పరిశ్రమలు శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ స్త్రీ శక్తి అవార్డ్స్ వంటి కార్యక్రమాలు మహిళలు ఉన్నత స్థానాల్లోకి రావడానికి దోహదపడతాయని చెప్పారు. సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్) సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళా ఉద్దీపనకర్తల గుర్తింపులో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందని అన్నారు. టీసీఇఐతో కలిసి సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు ఈవెంట్ మేనేజర్లుగా శిక్షణ ఇవ్వడం ప్రారంభించినట్లు చెప్పారు. టీసీఇఐ అధ్యక్షుడు బలరాం బాబు, స్త్రీ శక్తి అవార్డ్స్ కన్వీనర్ మిల్లెట్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు విశాలరెడ్డి మాట్లాడుతూ, స్త్రీ శక్తి వేదిక మరింత విస్తరిస్తోందని, భవిష్యత్‌లో మహిళల పాత్రను మరింత విస్తృత పరిచేలా సృజనాత్మక ఆర్థిక వ్యవస్థపై ప్రత్యేక కాన్ఫరెన్స్ ఏర్పాటు చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక, గౌరవ అతిథులుగా తెలంగాణ టూరిజంకు చెందిన ప్రకాశ్ రెడ్డి (ఐపీఎస్ ), టూరిజం శాఖ డైరెక్టర్, జడ్. హనుమంత్ కొండిబా (ఐఎఎస్ ), కింగ్‌డమ్ ఆఫ్ లెసోతో హానరరీ కాన్సుల్, సురత్ సింగ్ మల్హోత్రా, హెచ్‌వైఎస్ఇఎ అధ్యక్షుడు ప్రశాంత్ నదేండ్ల, ఫిక్కి చైర్‌పర్సన్, ప్రతిభా కుందా, యునైటెడ్ వే హైదరాబాద్ చైర్‌పర్సన్ బోర్డ్ మెంబర్ డాక్టర్ కిరణ్మయి పెమ్మసాని పెండ్యాల,ఫీనిక్స్ గ్రూప్, ఎవిపి డిజైన్ విభాగంకు చెందిన హర్షిత అట్లూరి, రైనా సోషల్ ఇనిషియేటివ్ ఫౌండేషన్ డైరెక్టర్ సంగీతా వర్మ లు కూడా హాజరయ్యారు.

4 విభాగాల్లో 50 మంది అవార్డు గ్రహీతలు వీరే... అసాధారణ మహిళలకు అందించే స్త్రీ శక్తి అవార్డ్స్ 2025 కోసం దేశవ్యాప్తంగా 250 మందికి పైగా మహిళలు దరఖాస్తు చేయగా 4 విభాగాల్లో 50 మంది మహిళలు ఎంపికయ్యారు: అత్యున్నత గౌరవమైన స్త్రీ రత్న , స్త్రీ మూర్తి, స్త్రీ శక్తి మరియు ప్రత్యేక %ూం+% మహిళా విభాగం అవార్డును అందజేశారు. దేశవ్యాప్తంగా 15 ఏళ్లకు పైగా హాస్పిటాలిటీ, సృజనాత్మక కళలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళా ప్రముఖులు రాజనీ నాయర్ డెబ్, మాలిని దివాకల, పుష్ప భాస్కర్, వాణి తమ్మయగారి, మాలిని ఎల్. నరసింహన్‌లకు స్త్రీరత్న అవార్డులకు ఎంపికయ్యారు.

# సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు

- నీటి బిందువు – జలసింధువు కార్యక్రమంలో భాగంగా సింగరేణి భారీ సన్నాహాలు
- ఇప్పటికే 20 శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి
- కనీస చెరువు వైశాల్యం ఒక హెక్టారు ఉండేలా చర్యలు
- సమీక్ష సమావేశంలో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్
- సింగరేణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జల వనరుల సంరక్షణ ఉద్యమం



సింగరేణి భవన్, ఏప్రిల్ 28 , 2025

సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు" పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని ఛైర్మన్ శ్రీ.ఎన్.బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాలలో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయవంతం చేయాలని సూచించారు. తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. లిఏరియాల వారీగా సింగరేణి కొత్తగా చేపడుతున్న 62 మినీ చెరువుల వివరాలులి మందమర్రి లో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం-1లో, రామగుండం-2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుండం-3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది.సోమవారం నాటి సమీక్ష సమావేశం ఛైర్మన్ మరియు ఎండీ శ్రీ ఎన్.బలరామ్ తో పాటుకొత్తగూడెం కార్పొరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ మరియు పా శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ శ్రీ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ శ్రీ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, పర్యావరణ,
అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రధానితో రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ భేటీ

న్యూ డిల్లీ ఏప్రిల్ 28 : జమ్మూకశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి అనంతరం ప్రస్తుతం జమ్మూకశ్మీర్ క్రమంగా కోలుకుంటోంది. కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ప్రధానిని కలిసి ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న భద్రతా పరిస్థితిని పూర్తిగా వివరించారు. ఏప్రిల్ 22న 26 మందిని బలిగొన్న టెర్రరిస్ట్ ల దాడి వెనుకఉన్న కుట్రదారులను శిక్షించేందుకు భారత ప్రభుత్వం ఆలోచిస్తున్న తరుణంలో ఈ బ్రీఫింగ్ జరిగింది. ఈ దాడికీ, సరిహద్దు ఆవలి దేశంతో గల సంబంధాలు కీలకం అని పేర్కొంటూ, భయంకరమైన టెర్రర్ దాడి పట్ల దేశంలోనూ,విదేశాలలోనూ విస్తృతంగా వ్యక్తమైన తీవ్ర ఆగ్రహం నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షిస్తామని భారత్ స్పష్టంచేసింది.ప్రధానితో రక్షణమంత్రి భేటీపై అధికార ప్రకటన ఏదీ వెలువడలేదు. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు, కుట్రదారులకు గట్టిగా శిక్ష తప్పదని ప్రధాని మోదీ మన్ కా బాత్ కార్యక్రమంలో స్పష్టంచేశారు. టెర్రరిస్ట్ లపై పోరులో మొత్తం ప్రపంచం 140 కోట్ల భారతీయులకు అండగా నిలుస్తోందని ప్రధాని అన్నారు.



హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## సంపాదకీయం

### నాట్యకళ ఓ శక్తివంతమైన వారసత్వ సంపద

నాట్యం ఓ విశ్వ భాష. ప్రపంచ ప్రజలను ఏకం చేయగల శక్తివంతమైన సాంస్కృతిక సాధనం. నాట్యాన్ని మెచ్చని నరులుండరు. నాట్యం చేయడానికి వేదికను ఎక్కడం లేదా నాట్యాన్ని వీక్షించడానికి కళాభిమానిగా ప్రేక్షకుల్లో ఉంటూ కళను ఆస్వదించడం తరుచుగా చేస్తున్నాం. ఒక మహాద్భుత అనుభూతిని, ప్రేరణను, అమితానందాన్ని అందిస్తున్నది నాట్య కళ. వివిధ ప్రాంతాల, దేశాల ప్రజలు వేరు వేరు నాట్య రూపాలను ప్రోత్సహిస్తున్నారు లేదా ప్రచారం చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. నాట్య కళ ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఏట 29 ఏప్రిల్ రోజున విశ్వవ్యాప్తంగా "అంతర్జాతీయ నాట్య దినోత్సవం" లేదా "ఇంటర్నేషనల్ డాన్స్ డే"ను యునెస్కోతో కలిసి ఇంటర్నేషనల్ థియేటర్ ఇనిస్టిట్యూట్ సంయుక్తంగా 1982 నుంచి నిర్వహించడమ ఆనవాయితీగా మారింది. ప్రపంచ ప్రఖ్యాత నాట్య కళాకారులు జీన్స్ జార్జెస్ నవ్వేరీ జన్మదినం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. స్వయం ప్రకటనకు నిలువెత్తు నిదర్శనం నాట్యం మాత్రమే. దాదాపు 9,000 ఏండ్ల క్రితమే ప్రారంభమైన నృత్య కళ నేడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజల వన్నులు పొందుతున్నది. సాంస్కృతిక సరిహద్దులు చెరుపుతూ విశ్వవ్యాప్తం కావడం, వైవిధ్యభరితమైన మానవాళిని ఒకే వేదికపైకి తీసుకురావడం, కళాభిమానులకు మానసిక ప్రశాంతతను చేకూర్చడం లాంటి పలు ప్రయోజనాలు కలిగిన నాట్యకళ ఆనందాలు పంచుతూ దేహం, మనసు, హృదయం, ఆత్మలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. నాట్యం ద్వారా వ్యక్తిగత అభినయం, శరీర భాగాల సమన్వయం, భావోద్వేగాలను ఆకర్షణీయంగా వ్యక్తీకరించడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం జరుగుతుంది.

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్న సువిశాల భారతంలో ఎన్నో శాస్త్రీయ, జానపద నాట్యాలు ప్రజాదరణను పొందాయి. భారత సంగీత అకాడమీ గుర్తించిన ఎనిమిది శాస్త్రీయ నృత్య కళల్లో భరతనాట్యం, కూచిపూడి, కథకుల, కథక్, ఒడిసి, మోహినీయాట్టం, మణిపురి, సత్రియాలు వస్తాయి. భారత దేశవ్యాప్తంగా 29 జానపద నాట్య కళారూపాలను గుర్తించినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో బహుళ ప్రచారం పొందిన జానపద నాట్యాల్లో విలాసిని, భామాకలాపం, వీర నాట్యం, డప్పు, తప్పెటగుళ్లు, లంబాడి, ధింసా, కోలాటం, పేరిణి, బుర్ర కథ, గుస్సాడి, చిందుల బాగోతం, బుట్ట బొమ్మలు, బోనాలు లాంటివి ఉన్నాయి. డిజిటల్ యుగంలో నాట్య కళను సజీవంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు, రాజకీయ వ్యవస్థలు, స్వచ్ఛంద సంస్థలు చొరవను చూపాలి. నాట్యకళను యువతలో ప్రోత్సహించాలి. నాట్య కళాకారులను తగు రీతిలో గుర్తించడం, చిన్నారులకు నాట్య శిక్షణ ఇప్పించడం, నాట్య కళాశాలలను ఏర్పాటు చేయడం, నాట్య శిక్షణ ఇచ్చే గురువులను ప్రోత్సహించడం, నాట్య కళ పట్ల సమాజంలో చిన్న చూపును రూపుమాపడం లాంటి చర్యలు సత్వరమే తీసుకొని మన నాట్యకళా వారసత్వ సంపదను రాబోయే తరానికి అందించే ప్రయత్నాలు జరగాలి.

# సజీవ సాక్ష్యాలు.. మైదం చంద్రశేఖర్ చిత్రాలు

"చంద్ర" పేరుతో దేశ విదేశాలలో పేరెన్నిక గన్న అపురూప చిత్రకారుడు, శిల్పి, కార్టూనిస్టు మైదం చంద్రశేఖర్. కళ్లకు కనిపించిన, కళ్ల ముందు కదలాడిన ఊహలకు జీవం పోసి, గీసే గీతలతో అద్భుత సృష్టి చేయడానికి అనర్హమైనది ఏదీ లేదని నిరూపించిన ప్రతిభాశాలి చంద్ర. చంద్ర 1946, ఆగష్టు 25వ తేదీన వరంగల్ జిల్లా, నర్సింహులపేట మండలం, పెద్దముప్పారం గ్రామంలో సోమలక్ష్మి, రంగయ్య దంపతులకు జన్మించారు. 1955లో హైదరాబాద్ లోని సుల్తాన్ బజార్ పాఠశాలలో మెట్రిక్ వరకు చదివారు. సైఫాబాద్ సైన్స్ కళాశాలలో పి.యు.సి (ప్రీ యూనివర్సిటీ కోర్స్) పూర్తి చేశారు. తర్వాత ఫైన్ ఆర్ట్సులో పట్టభద్రులు అయినారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో ఆర్టిస్ట్ కమ్ డిజైనర్‌గా పనిచేసి పదవీ విరమణ చేశారు. బాపు తర్వాత ఆ స్థాయిలో విరివిగా వార, మాస పత్రికలకు బొమ్మలు గీసిన ఖ్యాతి చంద్రకే దక్కుతుంది. ఒకనాడు ఏ ఇంట చూసినా సాహిత్య గ్రంథాలు, నవలలు, కథల పుస్తకాలు దర్శనం ఇవ్వగా, అనంతర కాల గమనంలో పత్రికలు ప్రజలకు చేరువై, చదువరుల నిత్య జీవితాలలో మమేకం కావడంతో వాటిలో తాను బొమ్మలు వేయడంలో సాధనచేసి, భావాత్మకమైన రేఖాచిత్ర కళలో తన దైన ప్రత్యేక ముద్రవేశారు. చంద్ర. తొలిరోజుల్లో బాపు అడుగుజాడల్లో నడిచిన చంద్ర ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన కొన్ని వేల కథలకు చిత్రాలను సమకూర్చారు. ఎన్నో పుస్తకాలకు ముఖచిత్రాల రూప కల్పన చేశారు. వేలకొద్దీ కార్టూనులు గీశారు. చిత్రకళ మీద వ్యాసాలు, సమీక్షలు, కవితలు... అలాగే చంద్ర దాదాపు 150 కి పైగా కథలు రాసి, వివిధ పత్రికలలో ప్రచురించారు. ఆయన మొదటి కార్టూను 1959లో ఆంధ్రపత్రికలో, మొదటి కథ 1961లో ఆంధ్రప్రభలో అచ్చయ్యాయి. ఇతడు జ్యోతి, యువ మాసపత్రికలలో ఆర్టిస్టుగా పనిచేశారు. స్వాతి మాసపత్రిక, మయూరి వారపత్రిక, పుస్తక ప్రపంచం మాసపత్రికలలో సంపాదక వర్గంలో పనిచేశారు. 1970 నుండి 1976 వరకు విప్లవ రచయితల సంఘంలో సభ్యుడుగా ఉన్నారు. విరసం కళాకారుడిగా ఎమర్జెన్సీ సమయంలో జైలుశిక్షను అనుభవించారు. ఇరవై సినిమాలకు, ఆరు డాక్యుమెంటరీ చిత్రాలకు కళాదర్శకుడిగా పనిచేశారు. రెండు డాక్యుమెంటరీ చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఇంద్రధనుస్సు, వెన్నెలవేట మొదలైన టి.వి.సీరియల్స్‌కు దర్శకత్వం వహించారు. చంద్ర వేసిన బొమ్మలు పాత్రలనే కాక ఆ పాత్రల లోతుల్లోని మానసిక ఆనందాల్ని, అంతరంగాల అల్లకల్లోలాల్ని, సంఘర్షణల్నీ చెబుతాయి. కను చూపుల ద్వారా గ్రహించిన దృశ్యాలను, మానస రూపాలను, చేతి మునివేళ్లతో అలవోకగా కుంచెతో జాలు వారించి, సజీవాలుగా, అగణిత రేఖాచిత్రాలు, వర్ణచిత్రాలను చిత్రీకరించి, అజరామరాలుగా చంద్ర తీర్చి దిద్దారు. కళా ప్రేమికుల మనో ఫలకాలపై చెరిగిపోని జ్ఞాపకాలుగా మిగిల్చారు. నాలుగు దశాబ్దాల పాటు నలుపు తెలుపులో ఇలస్ట్రేషన్స్, రంగుల్లో బొమ్మలు, కార్టూన్లు, పెయింటింగ్స్, గ్రీటింగ్ కార్డులు, లోగోలు గీసిన చంద్రకు దేశ విదేశాలలో ఉన్న అభిమానులకు లెక్కే లేదు. వేల సంఖ్యలో నవలలకు కవర్ పేజీలు వేశారు. దశాబ్దాల పాటు వార ప్రతికలకు పండగ ప్రత్యేక సంచికల్లో కవర్ పేజీలు గీశారు. ఓపెన్ యూనివర్శిటీలో ఆయన పాఠాలు కూడా చెప్పారు. ప్రముఖ డైరెక్టర్ బి. నరసింగ రావుతో ఉన్న అనుబంధంతో ఆయన చిత్రాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేయడమే కాకుండా కొన్ని సినిమాలలో నటించారు. మరికొన్ని చిత్రాలలో అతిథి పాత్రలు సైతం పోషించిన చంద్ర, టీవీ సీరియల్స్ ను డైరెక్ట్ చేశారు. గత కొంతకాలంగా చంద్ర నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ, తాజాగా కరోనా బారిన కూడా పడ్డారు. మదర్ థెరిసా రీహాబిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందుతూ గత సంవత్సరం ఏప్రిల్ 29న రాత్రి మృతి చెందారు.

# ప్రజాసేవలో ఘనాపాఠీ...

నీతి, నిజాయతీలకు మారుపేరు, నిబద్ధతకు ప్రతిరూపం ఆయన. తన జీవితాన్ని ప్రజలకే అంకితం చేసిన ప్రజా నాయకుడు. రాజకీయాల విలువలకు పెద్దపీట వేసి, ప్రజాపోరాటాల్లో పాల్గొన్న చైతన్యశాలి. స్వాతంత్ర్య సమరయోధుడు, ఉత్తమ శాసనసభ్యుడు, గ్రంథాలయోద్యమ సారథి, రాష్ట్ర తొలి అధికార భాషా సంఘం అధ్యక్షుడు, బహుగ్రంథకర్త. పోరాట యోధుడు, ప్రజా సేవకుడు. ఆజన్మ బ్రహ్మచారి, అపర భీష్ముడు. ఎందరికో స్ఫూర్తి ప్రదాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఖాదీ దుస్తులతో, చేతిలో ఖాదీ సంచితో నిరాడంబరంగా కనిపించే అజాత శత్రువు. ఆయన గురించి ఎంత రాసినా తక్కువే. ఆయనే ప్రజలు మెచ్చిన నేత...వావిలాల గోపాల కృష్ణయ్య. వావిలాల గోపాలకృష్ణయ్య (సెప్టెంబరు 17, 1906 – ఏప్రిల్ 29, 2003) భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యుడు, పద్మ భూషణ పురస్కార గ్రహీత. కళా ప్రపూర్ణ బిరుదు గ్రహీత. 1906 సెప్టెంబరు 17న గుంటూరు జిల్లా సత్తెనపల్లిలో వావిలాల నరసింహం, పేరిందేవి దంపతులకు నాలుగో సంతానంగా జన్మించారు. పలనాడు పుల్లరి సత్యాగ్రహంలో గార్లపాటి హనుమంతరావు తదితర నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యుడిగా ఉంటూ, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కావల్సిందేనని పట్టుబట్టారు. 1925లోనే సత్తెనపల్లిలో 'శారదానిలయం' అనే గ్రంథాలయాన్ని, వావిలాల గోపాలకృష్ణయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ హయర్ స్టడీస్ అనే సంస్థని గుంటూరు అరండల్‌పేటలో ఏర్పాటు చేశారు. 1974 – 77 కాలంలో తెలుగు అధికారభాషా సంఘం అధ్యక్షునిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సంఘ సంయుక్త కార్యదర్శిగా, గుంటూరు జిల్లా కాంగ్రెస్ సివిక్ బోర్డు సభ్యుడిగా పనిచేసారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి, గెలుపొందారు. 1952లో సత్తెనపల్లి నియోజకవర్గం ఏర్పడటంతో ఆక్కడ పోటీ చేసి తొలి శాసన సభ్యుడిగా ప్రజలకు సేవలు అందించారు. 1952, 1955, 1962, 1972 ఎనికల్లో వరుసగా నాలుగు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలిచి 19 ఏళ్ల పాటు ప్రజా సేవలో నిలిచారు. ఆయన కృషి ఫలితంగానే శాతవాహన నూలు మిల్లు, ఫణిదం చేనేత సహకార సంఘం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటయ్యాయి. సమాజంలో అసమానతలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. మద్యపాన నిషేధ ఉద్యమ సంస్థ బాధ్యుడిగా, గ్రంథాలయ ఉద్యమ రథ సారధిగా, దళిత, గిరిజనోద్ధరణ ఉద్యమ నాయకుడిగా ఆయన ముందు నడిచారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలను అందుకున్నారు. ఏక సంథాగ్రాహి, తెలుగు ఆంగ్ల భాషలలో అనేక గ్రంథాలు రచించిన మేధావి. తెలుగులో నలభై అయిదు, ఆంగ్లంలో పదహారు పుస్తకాలు రచించారు. 1922లో 'శివాజీ', 1947లో మద్రాసు మంత్రివర్గమా ఎక్కడికి? 1951లో విశాలాంధ్రం, 1976–77లో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యమం తదితర రచనలు చేశారు. పత్రికా విలేఖరిగా ప్రారంభించి ప్రజా సేవకే సర్వం త్యాగం చేసిన త్యాగశీలి, ధన్య జీవి గోపాలకృష్ణయ్య. సుదీర్ఘమైన ఆయన ప్రజా జీవిత ప్రస్థానంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. 'విశాలాంధ్ర' ఉద్యమం, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం. అన్నిటికన్నా అతి ముఖ్యమైనది నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కోసం ఆయన చేసిన కృషి మరువ రానిది. నాటి ప్రధాని నెహ్రూ చేత ఆ ప్రాజెక్ట్ కు శంఖుస్థాపన చేయించటంలో వావిలాల కృషి మరవ లేనిది. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను 'కళాప్రపూర్ణ' అనే సత్కారంతో గౌరవించింది. భారత ప్రభుత్వం వీరిని 'పద్మ భూషణ్' బిరుదుతో సత్కరించింది. చివరి రోజులలో ఆనారోగ్యానికి గురై నిమ్స్‌లో కొంతకాలం వైద్యం చేయించుకొన్న ఆయన 2003 ఏప్రిల్ 29న మరణించారు. వావిలాల శత జయంతిని పురస్కరించుకొని 2006 సెప్టెంబర్ 14వ తేదీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నాటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య, నాటి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే ధర్మాన ప్రసాదరావు, నాటి సహకార శాఖ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తదితరుల భాగస్వామ్యంతో సత్తెనపల్లి తాలుకా సెంటర్‌లో వావిలాల గోపాలకృష్ణయ్య కాంస్య విగ్రహం ఏర్పాటు చేశారు.

# దేవతలకు రూపాలిచ్చిన కళాతపస్వి రవివర్మ

"రవివర్మకే అందని ఒకే ఒక అందానివో", "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980) కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు – జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే. చిత్రకళకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. భారతావనిలోని కేరళలో తిరువనంత పురానికి 25 మైళ్ల దూరంలోని కిలమానూరు, రాజ ప్రాసాదంలో ఉమాంబ తాంబుతాట్టి, నీలకంఠం భట్ట దంపతులకు 1848 ఏప్రిల్ 29న రవివర్మ జన్మించారు. చిన్నతనంలోనే ఈయన చూపిన ప్రతిభ వల్ల, ట్రావెన్కోర్ మహారాజా అయిల్యం తిరునాళ్ చేరదీసి, ప్రోత్సహించారు. అక్కడి ఆస్థాన చిత్రకారుడైన, శ్రీ రామ స్వామి నాయుడు వద్ద శిష్యరికం చేశాడు. చిత్రకళను బ్రిటిష్ దేశస్థుడైన, థియోడార్ జెన్సన్ వద్ద నేర్చుకున్నారు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, కొట్టొచ్చినట్లున్న భావ వ్యక్తీకరణ, రవి వర్మను ఎంతగానో ప్రభావితం చేశాయి. అవి భారతీయ చిత్రకళా శైలికి ఎంతో భిన్నంగా కనిపించాయి. 1873 వియన్నా చిత్ర ప్రదర్శనలో, మొదటి బహుమతి పొందిన తర్వాత రవి వర్మ వెలుగులోకి వచ్చారు. ఆయన తన చిత్రాలను, దక్షిణభారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతం లోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ తరుచుగా తన శైలిలో ప్రదర్శ నాత్మకంగాను, చాందసంగాను ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నా, ఆయన పనితనం భారతదేశంలో ప్రశంసా పాత్రమై,

కీర్తి గడించింది. 1894లో లితో గ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన రాళ్లు, సాంకేతిక నిపుణులను, జర్మనీ నుండి ఆయన తెప్పించారు. దేశంలోనే మొదటిసారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించారు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, భయంకరమైన ప్లేగు వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించక పోవడం వల్ల 4 సంవత్సరాల తర్వాత, మహారాష్ట్ర లోని కొండా కోనల నడుమ ఉన్న, మలవాలి అనే గ్రామాన్ని పెంచుకున్నారు. పక్కనే తన నివాసాన్ని కూడా ఏర్పరచుకున్నారు. రవి వర్మ మరణించడానికి రెండేళ్ళ ముందు, తాను నెలకొల్పిన ప్రెస్ ను, తన స్నేహితుడైన ఒక జర్మన్ సాంకేతిక నిపుణునికి విక్రయించారు. దాంతోపాటు 100 చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చివేసారు. అయితే 1972లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదం కారణంగా, ప్రెస్ కు భారీ నష్టం వాటిల్లింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను రాళ్ళను, ప్రెస్ చుట్టూ నివసించే వారికి పంచి పెట్టారు. ఆ తర్వాత ముంబై–పూణే ప్రభుత్వాలు కొన్నిటిని మాత్రమే భద్ర పరచ గలిగాయి. శ్రీకృష్ణ రాయబారము, రావణ జటాయు వధ, ఇంద్రజిత్ విజయము, శకుంతల, సుభ ద్రార్జునులు, దమయంతికి హంస సంవాదము, శంతనుడు మత్స్యగంధి, ప్రేమలేఖ వ్రాస్తున్న శకుంతల, కణ్వుని ఆశ్రమములో రుషి కన్యగా శకుంతల, ఇంద్రజిత్ విజయము, లేడీ విత్ ఫ్రూట్స్, హార్ట్ బ్రోకెన్, పల్లెపడుచు, భిక్షకుల కుటుంబము గుడి వద్ద దానాలు స్త్రీ లాంటి అపురూప చిత్రాలు రాజా రవివర్మ కు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాయి.

# సాగునీటి వివక్షతపై ఎలుగెత్తి చాటిన విద్యాసాగర్ రావు

వలస పాలకుల స్వార్థ పాలనలో, సాగు నీటి రంగంలో జరిగిన అన్యాయాలు, ప్రాజెక్టుల్లో మోసంపై గణాంకాలతో తెలంగాణ జాతిని జాగృతం చేసిన గొప్ప వ్యక్తి విద్యాసాగర్ రావు. తెలంగాణకు నీటి విషయంలో జరిగిన మోసం, ప్రాజెక్టులపై జరిగిన అన్యాయం పై విద్యాసాగర్‌రావు చేసిన పోరాటం, అధ్యయనం అనన్య సామాన్యం. సాగునీటి రంగలో నిపుణులైన విద్యాసాగర్ రావు ఉమ్మడి రాష్ట్రంలో తెలం గాణకు నీటి కేటాయింపుల విషయంపై జరిగిన అన్యాయం పై ఎలుగెత్తి చాటారు. నీటి పారుదల శాఖలో వివిధ పదవులలో, హోదా లలో పని చేసిన ఆయన, టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌కు ప్రాజెక్టులు, నీటి కేటాయింపులపై ఎప్పటికప్పుడు సమాచారం, సలహాలు ఇస్తూ సందేహాలను నివృత్తి చేసేవారు. సాగునీటి రంగంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఆయన ఆధార సహితంగా, బహిర్గత పరిచి, ప్రజల్లో స్వరాష్ట్ర ఆకాంక్ష ను ప్రేరేపించడంలో, ఉద్యమ తెరాస పార్టీ అధినేతకు వెన్ను దన్నుగా ఉన్నారు. అలా కేసీఆర్‌కు ఉన్న అతి దగ్గర వ్యక్తులలో విద్యాసాగర్ రావు ఆంతరంగిక ముఖ్యులలో ఒకరై పోయారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం తన పరి జ్ఞానంతో కొత్త ప్రాజెక్టుల రూప కల్పనలో ఆయన భాగస్వామ్యం విడదీయ జాలనిది, ఆయన పాత్ర నిజంగా మరువలేనిది.. "జయశంకర్ తర్వాత తెలంగాణ జాతికి దక్కిన మరో గొప్ప తెలంగాణ మహాను భావుడు విద్యాసాగర్ రావు" అని కేసీఆర్ చేత ప్రశంసింప బడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ ఆయన. ఆర్. విద్యాసాగర్‌రావు (14 నవంబరు 1939–2017 ఏప్రిల్ 29) తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాకు చెందిన జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన లక్ష్మమ్మ, రాఘవరావు దంపతులకు విద్యా వంతుల కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న స్థితి, వారి కుటుంబంలో అందరికీ చదువు పట్ల ఆసక్తి కలగడానికి హేతువైంది. వారి గ్రామంలో తొలిసారిగా మెట్రిక్యులేషన్ చేసిన వ్యక్తి రాఘవరావు కాగా, మొదటి పట్టభద్రులు రాఘవరావు పెద్ద కుమారుడు, మొట్ట మొదటి ఇంజనీరింగ్ పట్టభద్రుడు విద్యాసాగర్‌రావు కావడం విశేషం. విద్యాసాగర్ రావు 1960లో హైదరాబాదు లోని ఉస్మానియా విశ్వ విద్యాలయము నుండి ఇంజనీరింగ్ లో పట్టభద్రులయ్యారు. 1979 లో రూర్కీ విశ్వ విద్యాలయం (ప్రస్తుతం ఐఐటి రూర్కీ) లో నీటి వనరుల అభివృద్ధిలో మాస్టర్స్ డిగ్రీని పొందారు. ఆయన 1983లో అమెరికా లోని కొలోరాడో స్టేట్ విశ్వ విద్యాలయం నుండి నీటి వనరుల వ్యవస్థ ఇంజనీరింగులో డిప్లొమా పొందారు. ఆయన 1990లో ఢిల్లీ విశ్వ విద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో పట్టాను కూడా సంపాదించారు. బీటెక్ పూర్తి అయిన వెంటనే క్యాంపస్‌లోని మహిళా కాలేజీ మెయింటెనెన్స్ ఇంజినీరుగా ఉద్యోగంలో చేరారు. కళల పట్ల ఆసక్తి కలిగిన ఆయన, ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా రాయటం, నాటకాలు వేయడం వంటి హాబీ లకు దూరం కాలేదు. అను దినం సాయంత్రం విధుల నిర్వహణ అనంతరం రవీంద్ర భారతికి వెళ్ళేవారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేసి, అనంతరం ఢిల్లీకి వెళ్లారు.

కేంద్రంలో మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్, నీటిపారుదల శాఖలో ఇంజనీరుగా పనిచేశారు. ఢిల్లీలో ఉన్న సమయంలో సాగునీటి విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకున్నారు. ఉద్యోగం నుండి విశ్రాంతి పొందాక, తరువాత తిరిగి హైదరాబాద్ వచ్చారు. దాదాపు 34 సంవత్స రాల పాటు కేంద్ర జల సంఘం లోనే విధులు నిర్వహించడం తో ఆయన దేశ వ్యాప్తంగా జల వనరుల అంశంపై అపారమైన అనుభవం గడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల విషయాలపై సమగ్ర అవగాహన, సరైన ఆలోచనను కలిగి ఉండేవారు. 2016 నవంబ రులో కాకతీయ విశ్వ విద్యాలయంచే నిర్వహించబడిన "మిషన్ కాకతీయ" ప్రాజెక్టుకు సంబంధించిన సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన ప్రసంగంలో వ్యవసాయ రంగంలో నీటి పారుదల ప్రాజెక్టు లపై ప్రభుత్వ విధానాలను సమగ్రంగా వివరించారు. 2014లో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ (భారత దేశం) ఆయనను "లీడింగ్ ఇంజనీరింగ్ పెర్సనాలిటీస్ ఆఫ్ ఇండియా"గా గుర్తించి, పురస్కార గ్రహీతను చేసింది. ఆయన ఎన్నో రచనలు చేశారు. పత్రికల్లో రాసిన వ్యాసాల న్నింటినీ కలిపి.. 'నీళ్లు–నిజాలు' పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అలా "నీళ్ళు నిజాలు విద్యాసాగర్ రావు"గా పేరెన్నిక గన్నారు. ఎన్. శంకర్ దర్శకత్వంలో వచ్చిన 'జై బోలో తెలంగాణ' చిత్రంలో ఉచిత పాత్రలో నటించారు. ఐక్యరాజ్య సమితి ఇన్విరాన్ మెంటల్ ప్రోగ్రామ్‌లో సభ్యు డిగా, సెంట్రల్ వాటర్ కమి షన్‌లో చీఫ్ ఇంజనీర్‌గా సేవలు అందించిన విద్యాసాగర్ రావు దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందారు.

12వ పంచవర్ష ప్రణాళిక రూపకల్పన లోనూ సలహాలు అందించారు. సాగునీటి రంగ రిటైర్డ్ చీఫ్ ఇంజినీరుగా, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల సలహాదారుగా సుపరిచితులు అయిన విద్యా సాగర్‌రావు రచయితగా, నటునిగా చూపిన ప్రతిభ గురించి చాలా మందికి తెలియదు. గిరీశం కలం పేరుతో ఆయన రాసిన రచనలు అనేక పత్రికల్లో ప్రచురించారు. బాల్యంలో కవి సమ్మేళనాలు, నాటకాల ప్రదర్శనలకు వెళ్లేవారు. కాలేజ్ స్థాయి వివిధ పోటీల్లో పాల్గొని, నాటకాలు కూడా వేసేవారు. కొంతకాలం ఆనారో గ్యానికి గురై, 2017 ఏప్రిల్ 29న హైదరాబాద్‌లో దివంగ తులైనారు.

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు




నిజాంసాగర్, ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రంలో భూభారతి కొత్త రెవెన్యూ చట్టం పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని వారు భూభారతి చట్టం యొక్క ముఖ్య అంశాలను వివరిస్తూ, ప్రజలకు చట్టం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పిట్లం మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్ పాల్గొనగా సభలో భూమి రికార్డుల సక్రమ నిర్వహణ, పారదర్శకత పెంపు మరియు ప్రజలకు సులభమైన సేవల అందుబాటుపై ప్రధానంగా చర్చించబడిరది. ప్రజలు ఈ సదస్సు ద్వారా కొత్త రెవెన్యూ చట్టం పై మెరుగైన అవగాహన పొందారు.

## రహదారి ప్రమాదాలను తగ్గించాలి...

**జగిత్యాల జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత...**



జగిత్యాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) రహదారి ప్రమాదాలు తగ్గించాలని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత జిల్లా అధికారులు పోలీస్ అధికారులు తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు సోమవారం జగిత్యాల జిల్లా మీటింగ్ నిర్వహించిన జిల్లాలో రోడ్ ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని డిపార్ట్మెంట్స్ తో కలిసి పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కోరారు జిల్లా రహదారి భద్రత సమీక్ష సమావేశం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది 2021 నుండి ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాలను సమీక్షించారు ఈఈ ఆర్ అండ్ బి అధికారులతో తెలుగు జిల్లాలో ప్రమాదం జరిగే లోకేషన్స్ గుర్తించి నివారణ నిర్మాణాల కోసం టెండర్లు పిలిపించి చెప్పారు ప్రాజెక్ట్ డైరెక్టర్ జాతీయ రహదారి మాట్లాడుతూ కొత్త గా నిర్మాణం అయ్యే దారిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెప్పారు డిటిఓ శ్రీనివాస్ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వాళ్ళ నీ రెండో సారి పనిష్మెంట్ ఇచ్చినం కా లైసెన్స్ రద్దు చేస్తున్నట్లు చెప్పారు అనంతరం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ రోడ్ సేఫ్టీ మన అందరి బాధ్యత వచ్చే మీటింగ్ నాటికి యాక్షన్ టేకెన్ రిపోర్ట్ లతో రావాలని అన్ని డిపార్ట్మెంట్ నీ ఆదేశించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు మున్సిపల్ కమిషనర్స్ పోలీస్ జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



ధర్మపురి ఏప్రిల్ 28(వుదయం విలేకరి):ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా రైతులు,హమాలీ లు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా సహకార అధికారి మనోజు కుమార్ పేర్కొన్నారు.సోమవారంపట్టణంలో మార్కెట్ కమిటీ కార్యాలయంలో జిల్లా సహకార అధికారి మనోజు కుమార్, తహశీల్దార్ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో రైతులకు, హమాలీ లకు చల్లని మజ్జిగ ప్యాకెట్ ల పంపిణీ చేశారు .ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా రైతులు,హమాలీ లు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వడదెబ్బ వల్ల ఇబ్బంది కలుగకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు మార్కెట్ యార్డు లో అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టార్ నాగ సంకీర్త్, అడాప్షన్ అధికారి బి రాము, ఎఎంసి కార్యదర్శి వెంకట నర్సయ్య,పిఏసీఎస్ సీఈఓ అయ్యోరీ రాజేష్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను వేగవంతం చేయాలి. కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్28(వుదయం ప్రతినిధి)బీమానకొండూరు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అర్జీదారు దరఖాస్తును, ఫీల్డ్ సిబ్బంది వెరిఫికేషన్ ఫారాన్ని పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు ఉండడానికి వీలులేదని, వచ్చిన దరఖాస్తులలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల జాబితా సిద్ధం చేసి ఇందిరమ్మ కమిటీలతో సమావేశం నిర్వహించాలని అన్నారు. కమిటీ ఆమోదించిన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి ముందుగా ఎంపీడీవో, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి సంయుక్తంగా మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని తెలిపారు. అనర్హులు ఉంటే జాబితా నుండి తొలగించాలని అన్నారు. ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ తహసిల్దార్ రాజేశ్వరి, ఎం.పి.డిఓ, పంచాయతీ కార్యదర్శి రేవంత్ ఉన్నారు.

## పెండింగ్ సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం. 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం. రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు. భూ భారతి చట్టం అవగాహన సదస్సులో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్28(వుదయం ప్రతినిధి)బీ భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం కలగనుందని, రైతుల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం వీణవంక మండలం చల్లూరులోని రైతువేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం సమస్యను సంబంధిత అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలనే విషయంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. అధికారి పరిష్కరించిన భూ సమస్యపై సంబంధిత అర్జీదారు సంతృప్తి చెందని పక్షంలో అప్పీలు వ్యవస్థను ఈ చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ స ్ వ ం స ్య ల న ం పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు.

భూ భారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలు అరికట్టవచ్చని అన్నారు.

ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. ధరణిలో ఇప్పటికే దరఖాస్తు చేసిన వారి సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూ భారతిలో మ్యుటేషన్ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ క్షేత్రస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమేష బాబు, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేటలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండిలి

**రోడ్డుపైనే లారీలు నిలిపి అన్లోడింగ్**
**అంబేద్కర్ చౌరస్తాలో ఆగమాగం**
**రోడ్డు అక్రమణతో బస్సులు తిరగడానికి ఇబ్బంది**
**ఆటోలు, ఆర్టీసీ బస్సులు నిబంధనలు పాటించేలా చర్యలు చేపట్టాలి**
**అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు డిమాండ్**
**పోలీసులకు వినతిపత్రం అందజేత**




లక్షెట్టిపేట, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): పట్టణంలో నానాటికి పెరిగి పోతున్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పోలీసులను కోరారు. సోమవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పోలీస్ స్టేషన్లో పోలీసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..

అంబేద్కర్ చౌరస్తాలో ట్రాఫిక్ మొత్తం ఆగమాగంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దుకాణదారులు దాదాపుగా 30 ఫీట్ల వరకు రోడ్డును ఆక్రమించడం వల్ల ఆర్టీసీ బస్సులు టర్న్ తీసుకోవడానికి ఇబ్బంది అవుతుందన్నారు. ఆదివారం, గురువారం వార సంతలను రోడ్డుపై నిర్వహించడం వల్ల ఏదైనా అనుకోని సంఘటనలు జరిగితే తీవ్రమైన ప్రాణనష్టం జరిగే అవకాశం

ఉందని, అందువల్ల రోడ్డుకు దూరంగా వరసంతలను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డపైనే భారీ లారీలను నిలిపి సరుకులు అన్లోడింగ్ చేయడంతో వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. చౌరస్తాలో ఆటోలు అడ్డదిడ్డంగా తిరుగుతున్నాయని, ఆర్టీసీ బస్సులు నిబంధనలు పాటించకుండా ఇష్టం వచ్చినట్లు ఆపడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్సు షెల్టర్లలో ద్విచక్ర వాహనాలు నిలవడంతో ప్రయాణికులు ఎండలో నిల్చోవాల్సి వస్తుందని, నో పార్కింగ్లో నిలిపిన వాహనాలను సీజ్ చేయాలనీ కోరారు. గతంలో మున్సిపల్ అధికారులు మంచిర్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ కు, ఎస్ ఐ కు లేఖలు రాసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఆకెనపల్లి శిల్పతి, అలుగునూరి నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు లింగంపల్లి సుధాకర్, చాతరాజు రాజేష్, దుంపల భాస్కర్, చాతరాజు శివకుమార్, కడమండ్ల సుధాకర్, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్టాండ్లో పోలీస్ అవుట్పోస్ట్ ప్రారంభం, నేరాల నియంత్రణకు చర్యలు





కరీంనగర్, ఏప్రిల్28(వుదయం ప్రతినిధి)వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ బస్టాండ్లో చోటుచేసుకునే దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు సోమవారం ఒక పోలీస్ అవుట్పోస్ట్ను ప్రారంభించింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ అవుట్పోస్ట్ను లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, బస్టాండ్లో ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి, ముఖ్యంగా దొంగతనాల నియంత్రణకు ఈ అవుట్పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే బస్టాండ్ ఆవరణలో ఉన్న 45 సీసీ కెమెరాలను కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేశామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో మరో 15 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరినట్లు వెల్లడించారు.ఈ పోలీస్ అవుట్పోస్ట్లో 24 గంటల పాటు పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందుబాటులో ఉంటారని కమిషనర్ తెలిపారు. బస్టాండ్లో ప్రయాణికులకు ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే ఈ అవుట్పోస్ట్ను సంప్రదించవచ్చని ఆయన సూచించారు. అంతేకాకుండా, జేబు దొంగల చిత్రాలను ప్రజలకు కనిపించేలా ప్రత్యేక బోర్డులపై ప్రదర్శిస్తామని ఆయన పేర్కొన్నారు.ఇటీవల కరీంనగర్ బస్టాండ్లో ప్రయాణికుల బ్యాగులు దొంగతనం చేస్తున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారని కమిషనర్ గుర్తు చేశారు. అతని వద్ద నుంచి 150 గ్రాముల బంగారం మరియు 10 లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రయాణికులు తమ లగేజీ పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై రాజన్న, ఆర్టీసీ అధికారులు ఎస్ భూపతి రెడ్డి (డిప్యూటీ రీజనల్ మేనేజర్, ఆపరేషన్స్, కరీంనగర్ రీజియన్), డిపో మేనేజర్లు విజయ మాధురి, శ్రీనివాస్, బస్టాండ్ ఏటీఎం జి సురేష్, కార్గో మేనేజర్ రామారావు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి. అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్



కరీంనగర్, ఏప్రిల్28(వుదయం ప్రతినిధి) రాజీవ్ యువ వికాసం పథకం కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కోసం జిల్లాలో 57,763 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ప్రత్యేక అధికారులు దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ, ఈ.డబ్ల్యూ.ఎస్ కోటాలో నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు ఇదివరకే పంపించామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునే దిశగా అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. బ్యాంకుల నుండి ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పవన్ కుమార్, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



లక్షెట్టిపేట, ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని ఉత్కూర్ చౌరస్తా వద్ద సోమవారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఏటా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడంలో ముందుంటామన్నారు.

అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను పరిశీలించి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే పెళ్లి రోజు సందర్భంగా కేక్ కట్ చేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొక్కిరాల ఉదయ్ చరణ్, పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం డి ఆరిఫ్, మాజీ మున్సిపల ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, డీసీసీ ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మండల అధ్యక్షులు పింగిలి రమేష్, మాజీ కౌన్సిలర్ లు రాందేని వెంకటేష్, సురేష్ నాయక్, నాయకులు సయ్యద్ హాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ధాన్యంపై కలెక్టర్కు నివేదికలు.

**నలుగురు అధికారుల సమక్షంలో పంచనామా.**
**ఖానాపురం ఏప్రిల్ 28 వుదయం ప్రతినిధి.**





మండల కేంద్రంలోని పెద్దమ్మగడ్డ పక్కనే ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్లేసులో అక్రమంగా 600 పైచిలుకు బస్తాల వరి ధాన్యమును లక్ష్మీ నరసింహ ఫర్టిలైజర్ అండ్ పెటిసైడ్స్ ఓనర్ గూగుల్లోత్ నరేష్ అనే వ్యక్తి ఖమ్మం జిల్లా శివారు ఆంధ్రకు సంబంధించిన వరి ధాన్యంను తీసుకువచ్చి కొనుగోలు కేంద్రం ప్లేసులో పోయడంతో కొనుగోలు కేంద్రంకు సంబంధించిన వారు మరి కొంతమంది రైతుల ఫిర్యాదు మేరకు అధికారులు ధాన్యాన్ని సందర్శించి ఇట్టి ధాన్యంకు సంబంధించిన రైతుల పేర్లు గాని రైతుల వద్ద కొనుగోలు చేసినట్లు ఆధారాలు చూపించాలని అధికారులు సంబంధిత వ్యక్తిని అడగగా పొంతనలేని సమాధానం చెప్పడంతో ఇట్టి దాన్యమును అక్రమంగా తీసుకు వచ్చినట్లు అధికారులు నిర్ధారణకు వచ్చి పై అధికారులకు సమాచారం చేరవేసి పై అధికారుల ఆదేశానుసారం సంబంధిత వరి ధాన్యమును పంచనామా చేసి నివేదికలను కలెక్టర్కు పంపించినట్లు తాసిల్దార్ పీ కిరణ్ కుమార్, సివిల్ సప్లై డిటి సంధ్యారాణి, మండల వ్యవసాయ శాఖ అధికారి బోగా శ్రీనివాస్, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రీస్టార్ట్ శ్రీనివాస్ రావులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలకు ఎవరు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే మండల వ్యాప్తంగా ప్రారంభమైన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో మన మండల రైతులు కాకుండా పక్క మండలాల రైతులుగాని వేరే జిల్లాల రైతులుగాని మధ్య దళారులుగాని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యమును పోయకుండా ఆయా గ్రామాల కొనుగోలు ఇన్చార్జిలు ఎప్పటికప్పుడు పరిశీలించి నివేదికలను సంబంధిత అధికారులకు అందజేయాలని కొనుగోలు ఇన్చార్జిలను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిహెచ్ రఘుపతి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గాయత్రి, రికార్డ్ అసిస్టెంట్ భైరబోయిన ఐలేష్, కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలు వీరమనేని సాగర్ రావు, ఎస్.కె ముస్తఫా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ శాంతి కోసం క్యాండిల్ ర్యాలీ నిర్వహించి టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ



వరంగల్ ఈస్ట్ ఏప్రిల్ 28 వుదయం ప్రతినిధి సాయంత్రం రంగసాయిపేట టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ తరఫున జమ్ము కాశ్మీర్లో అమాయకులైనటువంటి భారతీయ టూరిస్ట్ ల పైన పాకిస్తాన్ ఉగ్రవాద ముష్కరులు విచక్షణ రహితంగా కాల్పులు జరపడంతో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ఈరోజు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు దామర కొండ సదానందం పాకిస్తాన్ ఉగ్రవాదుల యొక్క చర్యలను తీవ్రంగా ఖండిస్తూ పాకిస్థాన్ తుడిచిపెట్టే విధంగా మన భారతదేశం అడుగులు వేయాలని దానికి మన భారతీయ పౌరుడు ప్రతి ఒక్కరు కూడా అండగా ఉంటారని చెప్పి కోరుతూ మరి ఈ యొక్క ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ప్రధాన కార్యదర్శి జడల శ్రీనివాసరావు ఆర్థిక కార్యదర్శులు కడారి మహేశ్వర్ ,బండ గౌరీ శంకర్ ,వల్లజి నరసింహస్వామి , ఎండి జలీల్ , కూసూరి రమేష్ , కే రాకేష్ , కుమార్ స్వామి , మానుపాటి వెంకటేశ్వర్లు , పాక శ్రీనివాస్ ఏలుగు రవికుమార్, పాకాల చంద్ర శేఖర్ , గుండు శ్రీరంగం ,పోషాల చంద్రయ్య , వేముల నాగేందర్ , ఉపాధ్యాయ వరవతి న ్ ం ఎ . ్ రా ని క ి సంబంధించినటువంటి ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పాల్గొని వారి యొక్క ఆత్మకు శాంతి చేకూరాలని చెప్పేసి కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ వారి మా వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తా ఉన్నాం. జై భారత్ జై జై భారత్

## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేది కార్యకర్తలే

### –చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



రామకృష్ణాపూర్/ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి)క్యాతనపల్లి మున్సిపాలిటీ గద్దెరాగడి లోని బీమా గార్డెన్ లో చెన్నూరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి,డిసిసి ప్రెసిడెంట్ కొక్కిరాల సురేఖ, టిపిసిసి పరిశీలకులు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఐసిసి ఆదేశానుసారం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి గ్రామస్థాయి నుంచి మండల,నియోజకవర్గ,జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి ని ఏఐసీసీ కి తెలియజేయడానికి విడతలవారీగా సమావేశాలను నిర్వహిస్తున్నామని అన్నారు.రాబోయే స్థానిక గ్రామపంచాయతీ ఎలక్షన్స్, ఎంపిటిసి,జడ్పిటిసి తో పాటు మున్సిపల్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ సమావేశంలో చెన్నూరు నియోజకవర్గం లోని మండల,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పిసిసి సభ్యులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,ఎంపీటీసీ, జడ్పీటీసీ,మాజీ సర్పంచులు, వార్డు మెంబర్స్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సినీ నటుడు బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి తుమ్మల



ఏప్రిల్ 28 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): ఢిల్లీలో పద్మభూషణ్ అవార్డు అందుకున్న హిందూపురం తెలుగుదేశం శాసనసభ్యుడు సినీ హీరో నందమూరి బాలకృష్ణ కు శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు అలాగే అవార్డులు తీసుకున్న ఇతర సభ్యులు అందరికీ మంత్రి తెలంగాణ ప్రభుత్వం తరఫున తన శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేశారు

## దొరికిన బంగారు నగలు తిరిగి అప్పగింత



నిజాంసాగర్, ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి): నిజాంసాగర్ మండల కేంద్రంలో ఆర్.టి.సి.బస్టాండ్ వెనుకాల ఇమ్రాన్ హొటల్ లో ఆదివారం ఓమహిళ మిర్చి బజ్జి తీసుకొని ఇమ్రాన్ హొటల్ నుండి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత హొటల్ యజమాని సయ్యద్ మొయిజొద్దీన్‌తన హొటల్ శుభ్రం చేస్తుండగా బంగారు కమ్మలు పడిపోయినట్లు గుర్తించాడు. తన హొటల్‌లో ఉన్న సీసీ కెమెరాలు చూడగా ఆ కమ్మలు తన హొటల్‌కు వచ్చిన మహిళవిగా గుర్తించాడు. అట్టి కమ్మలను స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివకుమార్ సమక్షంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగిందని హొటల్ యజమజాని ఇమ్రాన్ పేర్కొన్నారు.

## పదోన్నతితో విధులపట్ల మరింత బాధ్యతా పెరుగుతుంది

### జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు





గద్వాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి)పదోన్నతి విధులు పట్ల ఉత్సాహాన్ని పెంచడం తో పాటు మరింత బాధ్యతను పెంచుతుందని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అన్నారు.

ధరూర్ పోలీస్ స్టేషన్ ఏ.ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న వెంకట్రాములు ఎస్సై గా, రాజోలి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ పొందినందున వారికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ ఎస్సై స్టార్స్, హెడ్ కానిస్టేబుల్ పట్టీలను తొడిగి అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి విధుల పట్ల మరింత బాధ్యతను పెంచుతోందని, భవిష్యత్ లోనూ ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీసింగ్ సేవలను అందించాలని ఆకాక్షించారు.

## మడుపల్లి జడ్పీహెచ్ఎస్ కి పూర్వ విద్యార్థులు రంగులు వితరణ



మధిర ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) మడుపల్లి జడ్.పి.హెచ్.ఎస్ లో 1970, 75 సంవత్సరముల లో విద్యనభ్యసించిన విద్యార్థులు పంగా శేషగిరి, గుత్తా ప్రసాదు, చెరుకూరి రామయ్య, గడిపూడి సీతయ్య మొదలగువారు 50 వేల రూపాయల వితరణతో జడ్పీహెచ్ఎస్ మడుపల్లికి రంగులు వేయించినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు రంగులు వేయించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు చేయటం వలన ఎంతోమంది స్ఫూర్తి పొందుతారని ప్రభుత్వ పాఠశాలలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# సొంత కంపెనీ ఉద్యోగులకే టోపీ పెట్టిన నందా ఫుడ్స్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ నంద ఫుడ్స్ అనే పేరు మోసిన కంపెనీ రంగారెడ్డి నగర్ లో గత 20 సంవత్సరాలుగా తన దగ్గర పనిచేస్తున్న ఎంప్లాయిస్ కి ఈపీఎఫ్ కడుతున్నామని చెప్పి వారి జీతాలను కట్ చేసి ఇప్పుడు ఈపీఎఫ్ అప్లై చేసుకుంటే ఎవరికి ఈపీఎఫ్ అమౌంట్ రావట్లేదు ఏంటా అని ఆరా తీస్తే ఎన్నో అవకతవకలు జరగాయని ఎంప్లాయిస్ పేరు తప్పుగా రాయడం, ఎంప్లాయిస్ కి ఎలాంటి పిఎఫ్ స్లిప్స్ ఇవ్వకపోవడం ఎన్నో సంవత్సరాలుగా కంపెనీ చుట్టూ భాదితులు తిరుగుతున్నారు. ఈరోజు నందా ఫుడ్స్ కంపెనీలో నిర్వహించిన ఉమ్మడి జన సమన్వయ కార్యక్రమంలో పాల్గొన్న సయ్యద్ జిశాన్ అహ్మద్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ని కలిసి నందా ఫుడ్స్ కంపెనీ బాధితులు తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. ఈ విషయమై విలేకరులు అడగగా బాధితులకు అండగా ఉంటానని వారి పీఎఫ్ అమౌంట్ అతి త్వరలో వారికి వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తైలం శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా ఓబీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ఐ ఎన్ టీ యు సి నాయకులు నాగరాజ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య కాక, బాల కృష్ణ, గురువా రెడ్డి, శ్యామ్, ఇఎస్ఐ పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



చెన్నారావుపేట ఏప్రిల్. 28. (వుదయం న్యూస్ ప్రతినిధి )రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ.వో గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టే రవి, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరె నమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జొన్నతుల మహేందర్ రెడ్డి,మండల నాయకులు బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, ఈర్య నాయక్, ముదురు కోళ్ల సాంబయ్య, పాలకవర్గ సిబ్బంది శ్రీనివాస్, నలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల రిజర్వేషన్ అమలు విజయోత్సవ సంబరాలు

### –పాల్గొన్న రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి



జగిత్యాల ఏప్రిల్ 28(వుదయం విలేఖరి):దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,చంద్రబాబు నాయుడు అమలు చేయలేని మాదిగల రిజర్వేషన్ ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారు అని ఎస్సి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ డా. పిడమర్తి రవి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని హొటల్ శివ సాయి రెసిడెన్సిలో మాదిగ జేఏసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మెడపట్ల దుబ్బయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన విజయోత్సవ సంబరాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డా. పిడమర్తి రవి హాజరై మాట్లాడుతూ మాదిగల 30 ఏళ్ల చిరకాల వాంఛను సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంబడే మాదిగ 9 శాతం రిజర్వేషన్ను అసెంబ్లీలో ఆమోదం తెలిపి మాదిగలకు పెద్ద దిక్కు అయినా మాదిగలకు పెద్దన్న పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రమంతట విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్నాం దానిలో భాగంగానే ఈరోజు జగిత్యాల జిల్లాలకు రావడం జరిగింది అన్నారు మాదిగలంతా ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారన్నారు.అదేవిధంగా రిజర్వేషన్ అనేది చారిత్రక నిర్ణయం అన్నారు.చివరగా హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో విజయోత్సవ సభ నిర్వహిస్తున్నం దానికి మాదిగల అందరూ అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మేడపట్ల దుబ్బయ్య నాయకులు గుడికందుల మహేష్,గొర్రె రంజిత్, మోర్తా రాజశేఖర్, మోతే రాకేష్, గంగాధర్,నాతరి సంజీవ్ , కొలపాక చందు,రామిల్ల వినోద్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు డ్రైనేజీ నల్ల కనెక్షన్లు ఏర్పాటు చేయాలని



సిపిఎం డిమాండ్‌హనుమకొండ, ఏప్రిల్ 27(ఉదయం జిల్లా ప్రతినిధి) : నాలుగో డివిజన్ పెద్దమ్మ గడ్డ ప్రాంతంలోని జ్యోతిబసు నగర్ ఫేస్ టు (కేనాలి కాలువ వెనక) మరియు రెండవ డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ, నల్ల కనెక్షన్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే మున్సిపాలిటీ కార్పొరేషన్ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ నార్త్ ఏరియా కార్యదర్శి బోట్ల చక్రపాణి గాదె రమేష్ లు డిమాండ్ చేశారు ఈరోజు మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్ గారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా నార్త్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సర్వేలు నిర్వహించగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ప్రధానంగా గత 18 సంవత్సరాలకు పైగా జ్యోతిబసు నగర్ ఫేస్ 1 ఫేస్ 2 భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు నివాసముంటున్న మున్సిపాలిటీ అధికారులు నేటికీ రోడ్లు డ్రైనేజీ కరెంట్ స్తంభాలు నల్ల కనెక్షన్లు ఇవ్వకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూడవ డివిజన్ ట్రైబల్ వెల్ఫేర్ కాలేజీ ఎదురుగా ఉన్న కాలనీలలో రోడ్లు డ్రైనేజీ వీధిస్తంభాలు ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. తక్షణమే ఈ కాలనీ లలో మాలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఇంద్రనగర్ సుధా నగర్ వినాయక నగర్ కుమార్ పెల్లి న్యూ రాయపూరా తదితర కాలనీలో పేదల నివసించే ప్రాంతాలలో రోడ్లు డ్రైనేజీ సరిగా లేక వర్షం వస్తే చెరువులను తలపించేలా ఉంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు కుక్కలు కోతులు దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు డ్రైనేజీ చెత్త రెగ్యులర్గా తీయకపోవడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని వారన్నారు కావున ఇప్పటికైనా మునిసిపాలిటీ అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇంజపెల్లి రాజు మంద మల్లేశం అడపా తార నవీన్ క్రాంతి రవి పాపయ్య అమృత తదితరులు పాల్గొన్నారు

## విజయవంతమైన మెడికల్ క్యాంపు

### –పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం
### –డాక్టర్.నరేన్ డాక్టర్.పూర్ణిమ
### –మూడు వసంతాలు పూర్తి చేసుకున్న శ్రీ మహావేద హాస్పిటల్
### –ఉచిత వైద్య షిబిరానికి విశేష స్పందన





నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి)నాగర్ కర్నూల్ పట్టణ మరియు గ్రామీణ పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మహావీర్ హాస్పిటల్ యజమానులు డాక్టర్.నరేన్,డాక్టర్ పూర్ణిమ లు అన్నారు.నాగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ మహవేద హాస్పిటల్ ప్రారంభించి మూడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం పేద ప్రజల సహాయార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ నరేన్,డాక్టర్ పూర్ణిమ లు తెలిపారు.ఈ శిబిరంలో పెద్దలకు హైబిపి,మలేరియా,టైఫాయిడ్, కిడ్నీ,గ్యాస్ ట్రబుల్,కడుపు నొప్పి,డలేరియా, ఛాతినొప్పి,అస్తమా, నిమోనియ,తల నొప్పి,ఫీట్స్,రక్తహీనత/చిన్న పిల్లలకు జ్వరాలు డెంగు, మలేరియా,టైఫాయిడ్,నిమోనియా,అస్తమా, డలేరియా ఇతర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణితో పాటు ల్యాబ్ టెస్టులకు 50% డిస్కౌంట్ ఇవ్వడం జరిగింది.ముఖ్యంగా ఆరోగ్యం పట్ల గ్రామీణ పేద ప్రజలు నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ఉంటారని వారికి అవగాహన కల్పించేందుకు గత మూడుడెండ్లుగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని డాక్టర్.నరేన్ అన్నారు.పూర్ణిమ మాట్లాడుతూ రోజు మనం తీసుకునే ఆహారం,వాతావరణంలో వస్తున్న మార్పులు,ఇతర కాలుష్యాల వల్ల ప్రతి ఒక్కరు అనారోగ్యం బారిన పడుతున్నారని,ఆరోగ్యంపట్ల ప్రతిఒక్కరు శ్రద్ధ వహించి తరచూ వైద్య పరీక్షలు చేఇంచుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఈ రోజు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 పైచిలుకు పెద్దలకు,75 పై చిలుకు

చిన్నారులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణి చేసినట్లు తెలిపారు.

## అంజయ్య నగర్ కాలనీ ని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతా.... నూతన కాలనీ అధ్యక్షుడు మోడల్ నరసింహ సాగర్



శేరిలింగంపల్లి ఏప్రిల్28(వుదయం ప్రతినిధి): శేర్లింగంపల్లిలోని గచ్చిబౌలి పరిధిలో గల అంజయ్య నగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. సోమవారం అంజయ్య నగర్ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఓట్ల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోడల్ నరసింహ సాగర్ మరియు ప్రత్యర్థి ఇనాయతుల్లా ఖాన్ పై 196 ఓట్ల మెజార్టీతో అఖండ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి కట్టుబడి ఉంటామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యలను పరిష్కరించడమే చేయంగా ముందుకు వెళతామని ఆయన తెలిపారు. సందర్భంగా పలువురు కాలనీ పెద్దలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఎన్నికలలో మొత్తం పోలైన ఓట్లు 660 కాగా నరసింహసాగర్ కి 428, ప్రత్యర్థికి 232 వచ్చాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ఎన్నికలు మొత్తం ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఎన్నికల నిర్వహకులు తెలియజేశారు. జనరల్ సెక్రెటరీగా ప్రవీణ్ గుప్తా, ట్రెజరర్ గా ఆత్మారావు ఎన్నిక కాబడినారు.

## పెహల్గాంలో టూరిస్టులపై జరిపిన ఉగ్రదాడి ఖండిస్తూ మృతులకు సంతాపాన్ని తెలియజేసిన హిందూ జాగృతి





శేర్లింగంపల్లి ఏప్రిల్28(వుదయం ప్రతినిధి): సుందర కాశ్మీర్ అందాలని తిలకించడానికి టూరిస్టుల రూపంలో వెళ్లిన భారతీయులను అతిపాసవికంగా దాడి చేసి చంపిన భారతీయులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి రాక్షసులుగా ప్రవర్తిస్తున్న ముష్కరులను భారత ప్రభుత్వం విడిచిపెట్టదని తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని వారు అన్నారు. భారతదేశంలో శాంతియుత వాతావరణాన్ని విఘాతం కలిగించే ప్రయత్నంలో భాగంగా ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని, దానికి దాయాది దేశమైన పాకిస్తాన్ తోడ్పాటు ఉందని వారు భావిస్తున్నారు. ఏది ఏమైనా భారతీయులందరూ సంఘటితంగా ఈ దుశ్చర్యలను ఖండించాలని ప్రజలందరూ సమైక్యంగా ఉండి వారి దుర్మార్గాలను తిప్పికొట్టాలని వారు తెలిపారు. ఈ క్యాండిల్స్ ర్యాలీ గోపి నగర్ హనుమాన్ దేవాలయం నుండి చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి మరియు పిజిఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొని కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించి పెహల్గామ్ మృతులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగుపరివార కార్యకర్తలు వివిధ పార్టీల నేతలు పతంజలి యోగ సమితి సభ్యులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదులపై మండిపడటం జరిగింది.

## 33 కెవి నూతన ఇంటర్ లింక్ ని ప్రారంభించిన ఇంజనీర్ మహేంద్ర



ఏప్రిల్ 28 దమ్మపేట, (వుదయం ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ లింగాలపల్లి సబ్ స్టేషన్ నుండి గండుగులపల్లి సబ్ స్టేషన్ వరకు 33 కేవీ నూతన ఇంటర్ లింక్ లైన్ ను సోమవారం ప్రారంభించారు. . ఈ లైన్ అందుబాటులోకి రావడం వలన గండుగులపల్లి అన్ని సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ పవర్ సప్లై అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కన్స్ట్రక్షన్ ఆపరేషన్ దివిజినల్ ఇంజనీర్ నందయ్య , ఏ.డి.ఈ వెంకట రత్నం , కన్స్ట్రక్షన్ ఏ.ఈ రాజేష్, ఏ. ఈ రమేష్ బాబు, రవి మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలసిన ట్రైన్ కలెక్టర్




నారాయణపేట టౌన్ ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) జిల్లా పట్ల అవగాహన కలిగి అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. సోమవారం 2024 తెలంగాణ ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన కొయ్యాడ ప్రణయ్ కుమార్ ట్రైనీ కలెక్టర్ గా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతను తీసుకున్నారు.

# వృద్ధ తల్లిదండ్రులకు అండగా ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్...

**కనికరం లేని కొడుకులకు కూతుర్లకు వారసులకి కౌన్సెలింగ్...**
**నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులకు ఆపన్న హస్తం...**











జగిత్యాల ఏప్రిల్ 28 (ఉదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో కన్న కొడుకుల కూతుర్ల వారసుల నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులకు మేమున్నామంటూ వారి తరపున పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ అధికారులకు కేసులు పెడుతూ ఇతర అవసరమైన సేవలు అందిస్తూ తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా డివిజన్ మండల గ్రామాల ప్రతినిధులు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తు ఆదర్శనీయంగా నిలుస్తున్నారు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు సూచనలతో జగిత్యాల జిల్లా కేంద్రంలో 2017 సంవత్సరంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు జిల్లా గౌరవాధ్యక్షులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారిగా వెల్ముల ప్రకాష్ రావు కోరుట్ల డివిజన్ అధ్యక్షులుగా పబ్బా శివానందం మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులుగా వొజ్జెల బుచ్చిరెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులుగా బి రాజేశ్వర్ తదితర జిల్లా డివిజన్స్ మండలాల గ్రామ శాఖల కార్యవర్గాలు జిల్లాలో నిరాదరణకు గురవుతున్న వయోధికులకు సేవలు అందిస్తున్నారు వీరి సేవలను జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు అప్పటి రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అప్పటి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అప్పటి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన ఒక శిథిలావస్థకు చేరిన గదిని సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్ర కార్యకలాపాల నిమిత్తం కేటాయించారు అట్టి గదిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మంజూరు చేయించిన నిధులతో అసోసియేషన్ ప్రతినిధుల ఖర్చులతో మరమ్మతులు చేయించి సేవలు కొనసాగిస్తున్నారు వీరి సేవలని కలెక్టర్ యాస్మిన్ భాషా తరచుగా అభినందించారు కాగా కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో కన్న వారిని వదిలించుకుంటున్నారు పిల్లల కోసం కష్టపడిన తల్లిదండ్రులను ముసలితనంలో సంపాదించిన ఆస్తిపాస్తులను లాక్కొని కన్నవారిని గెంటేసిన వారు కొందరైతే సాక లేమంటూ కొందరు మరి కొందరు పీడ వదిలించుకోవాలని ఇంటి నుంచి తరిమేస్తున్నారు మరి కొందరు వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు ఇంకొందరు దూరప్రాంతాల్లోకి తీసుకెళ్లి అక్కడే వదిలేసి కసాయి తనం చూపిస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ పిసి హన్మంత రెడ్డి కరుణ తదితరులు తల్లడిల్లుతున్న వృద్ధులకు వయో వృద్ధుల రక్షణ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ తామే వారి కష్టాల్ని వివరిస్తూ వయోవృద్ధుల సంరక్షణ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్ అయిన డివిజన్ ఆర్డీవో లకి కేసులు దాఖలు చేస్తున్నారు దీనితో సంబంధించిన ఆర్డీవో లు విచారణ జరిపి ఆ వృద్ధులకు ప్రతి నెలా పోషణ వైద్య ఖర్చుల కోసం డబ్బులు ఆ కొడుకులు కూతురులు చెల్లించేలా వారిని ఆదరించేలా తీర్పులిస్తున్నారు తీర్పులు పాటించని జిల్లాలో 6 గురికి 3 మాసాల జైలు శిక్షలు విధించారు కాగా అర్ధరాత్రి ఇంటి నుంచి గెంటివేసిన తల్లిదండ్రులకు ఆ రోజు హరి ఆశోక్ కుమార్ ఆశ్రయమిచ్చి మరుసటి రోజు తమ బృందం తో వెళ్లి ఆ కొడుకులకు కొడళ్లకి కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు స్పందించి సమ్మతి పత్రాలు రాసిచ్చి తిరిగి తమ ఇండ్లలో తల్లిదండ్రులను ఆదరిస్తున్నారు జిల్లా వ్యాప్తంగా హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తు చైతన్యం కల్గిస్తున్నారు

ఆదరించకపోతే జైలుకే... హరి ఆశోక్ కుమార్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా మా అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా డివిజన్ మండల గ్రామ కేంద్రాల్లో నిరాదరణకు గురవుతున్న వయోధికులైన తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటూ ఆ కనికరం లేని కొడుకులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు వినని వారిపై ఆర్డీవో ల కార్యాలయాల్లో కేసులు దాఖలు చేస్తున్నారు జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం వృద్ధ తల్లిదండ్రులని ఆదరించక పోతే జైలు శిక్ష తప్పదు

వృద్ధ తల్లిదండ్రులకి అండగా... గౌరిశెట్టి విశ్వనాథం సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగిత్యాల జిల్లా నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులని మా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ సూచనలతో సాయం చేస్తున్నాం ఆర్డీవో కార్యాలయాల్లో వృద్ధుల తరపున మేము దాఖలు చేసిన కేసుల్లో వారి పక్షాన వాదనలు చేస్తూ వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం వృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన కోసం కరపత్రాలు పోస్టర్లను జిల్లా డివిజన్ మండల గ్రామ కేంద్రాల్లో పంచుతున్నాం.

# ఉద్యోగ విధుల్లో బదిలీలు సహజం

**జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్**




లక్షెట్టిపేట, ఏప్రిల్ 28 (ఉదయం ప్రతినిధి): ఉద్యోగ విధుల్లో బదిలీలు సహజమని జూనియర్ సివిల్ జడ్జి అసదుల్లా షరీఫ్ అన్నారు. సోమవారం లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసిన అసదుల్లా షరీఫ్ బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక న్యాయవాదులు ఆయనకు వీడ్కోలు పలికారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి అసదుల్లా షరీఫ్ మాట్లాడుతూ.... ఉద్యోగులు ఎక్కడ పని చేసిన ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి సేవ చేయాలన్నారు. బదిలీ రీత్యా ఎక్కడికెళ్లిన మనం చేసిన పనులే మన గురించి మాట్లాడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొమిరెడ్డి సత్తన్న , మాజీ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్, ఏజీపీ సత్యం, జెనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్ రావు, నరేందుల సురేందర్, భూమరెడ్డి, రాజారాం రెడ్డి, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, పాల్ సుధాకర్, నలినికాంత్, సుమన్ చక్రవర్తి, సత్యగౌడ్, పాల్సన్, బనావత్ సంతోష్, పద్మ, షెఫీక్, రెహమతుల్లా, రెడ్డిమల్ల ప్రకాశం, సదాశివ, శివశంకర్, సజని తదితరులు పాల్గొన్నారు.

# మామిడి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**హర్షం వ్యక్తం చేసిన రైతులు**



బెల్లంపల్లి, ఏప్రిల్ 28 (ఉదయం ప్రతినిధి) మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మామిడి కాయల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మామిడి సీజన్ లో మామిడి పళ్ళు అమ్ముకోవలంటే మహారాష్ట్ర లాంటి దూర ప్రాంతాలకు వెళ్లి గిట్టుబాటు ధర రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని రైతులు దృష్టికి తీసుకు రాగానే ఉన్నత అధికారులతో మాట్లాడి ఇదే సీజన్ లో ప్రారంభించి రైతుల కష్టాలు తీర్చడానికి ఫ్రూట్ ఎక్స్ కంపెనీ సహకారంతో రైతులకు గిట్టుబాటు ధర తో పాటు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు వీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రాంతంలో నెన్నెల,కన్నెపల్లి భీమిని,తాండూరు,పాత బెల్లంపల్లి లో పండ్ల తోటలకు సౌకర్యమైన భూముల ఉన్నాయి,రైతులు వివిధ పండ్ల తోటలు వేసి ఇదే మార్కెట్ లో గిట్టుబాటు ధర కు అమ్ముకోవచ్చు కోల్డ్ స్టోరేజీ కూడా ఏర్పాటు చేసి రైతులకు మరింత లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వం తో మాట్లాడి ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల కోసం ఎమ్ ఆర్ ఓ కు మెమోరాండం ఇచ్చిన

**అఖిలపక్షం సభ్యులు**



అలంపూర్ ఏప్రిల్ 28 (ఉదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంకు గురుకుల పాఠశాల ను ఎర్రవల్లి నుండి మార్చాలని అఖిలపక్షం సభ్యులు తహసీల్దార్ జ్యోతి కి వినతిపత్రం అందజేశారు. గతంలో గురుకుల విద్యాలయం కేటాయించబడింది. దానిని కొన్ని రోజులు ప్రభుత్వ ఉన్నత పాటశాలలో నిర్వహించారు. అందులో సరైన మౌలిక వసతులు లేవని పాఠశాలను ఎర్రవల్లి చౌరస్తా కు మార్చారు. అక్కడ కూడా ప్రైవేట్ బిల్డింగ్ లో అరకొర వసతులతో చాలీచాలని స్థలంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కావున విద్యార్థుల తల్లిదండ్రుల కోరిక మేరకు అయిజలో మంచి బిల్డింగ్ ఉంటే ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ విషయమై ఎస్వీఎమ్ డిగ్రీ కాలేజ్ యాజమాన్యం ను సంప్రదించి, అధికారులతో, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని గురుకుల పాఠశాల అయిజలో ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు, అఖిలపక్షం సభ్యులు కోరారు. కావున ప్రజల కోరికను పరిగణనలోకి తీసుకొని గురుకుల పాఠశాలను అయిజకు తీసుకొని వచ్చుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు చాకలి ఆంజనేయులు, నాగరదొడ్డి వెంకట రాములు, పీజీకే వెంకటేశ్వరరావు, దండోరా ఆంజనేయులు, ఎస్పి హనుమంతు, మెడికల్ తిరుమల్ రెడ్డి, సుధాకర్ గౌడ్, గోపాలకృష్ణ, లక్ష్మణ గౌడ్, బలిగెర యేసురాజు, తూముకుంట కిష్టన్న, విజయ్, వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి తొక్కిసలాట పాపం ఎవరిది?

**-జాతీయ మానవ హక్కుల మండలి న్యాయ పోరాటం**
**-బాధితుల తరపున జాతీయ మానవ హక్కుల సంఘానికి**
**-సంబంధిత అధికారులకు నివేదిక కోరుతూ ఆదేశాలు.**
**-భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**
**-బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**
**-ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 28 గాండీవం**



జగిత్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28( ఉదయం ): తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై చర్య తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల మండలి (నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) చైర్మన్ అయిల్నేని శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల సంఘానికి గతంలో ఫిర్యాదు చేశాడు. ఈ సంఘటనపై బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కమిషన్‌ను అభ్యర్థించారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన జాతీయ మానవ హక్కుల సంఘం, దీనిని తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. ఈ మేరకు, తదుపరి చర్యల కోసం ఫిర్యాదు కాపీని సంబంధిత అధికారులైన తిరుపతి చిత్తూరు జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కు పంపిందిని నాలుగు వారాల్లోగా దీనిపై నివేదికను సమర్పించాలని వారిని ఆదేశించిందిని అన్నమయ్య జిల్లా ఎస్పీని ఈ విషయంపై విచారణ జరిపి 15 రోజుల్లో నివేదిక పంపాలని కోరిందిని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత పవిత్రమైన అధిక సంఖ్యలో భక్తులు సందర్శించే క్షేత్రాలలో తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ఒకటని భారతదేశంలోనే అతిపెద్ద ఆలయ ట్రస్ట్ అయిన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఈ ఆలయ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుందిని దేశ విదేశాల నుండి ప్రతి సంవత్సరం కోట్లాది మంది భక్తులు స్వామి దర్శనార్థం తరలివస్తారు. అటువంటి పవిత్ర స్థలంలో, జనవరి 8, 2023న జరిగిన తొక్కిసలాటలో ఏడుగురు భక్తులు మరణించడం జరిగిందని 40 మందికి పైగా తీవ్రంగా గాయపడటం అత్యంత దురదృష్టకరం అని అన్నారు. ఉచిత టిక్కెట్ల జారీ కారణంగా ఈ దుర్ఘటన సంభవించిందని తెలుస్తోంది. భక్తుల రద్దీని అంచనా వేయడంలో మరియు తగినంత భద్రతా చర్యలు చేపట్టడంలో లోపం జరిగిందని స్పష్టంగా తెలుస్తోంది. ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత టీటీడీ ప్రభుత్వ అధికారులపై ఉందిని భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాకుండా రద్దీని నియంత్రించడానికి మెరుగైన ప్రణాళికలు లేక, తగినంత సిబ్బందిని నియమించకుండా సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా భక్తుల కోసం సరైన ఏర్పాట్లు చేయడంలో టీటీడీ విఫలమైందని చైర్మన్ శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. మానవ హక్కుల పరిరక్షణకు జాతీయ మానవ హక్కుల మండలి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేసారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీవో) అనేది ఒక స్వతంత్ర సంస్థని భారతదేశంలో మానవ హక్కుల ఉల్లంఘనలను విచారించడం మరియు బాధితులకు న్యాయం జరిగేలా చూడటం దీని ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్ హెచ్ ఆర్ సి అనేక కార్యక్రమాలు చేపడుతుంది. ఫిర్యాదుల స్వీకరణ మరియు విచారణ మానవ హక్కుల ఉల్లంఘనకు గురైన ఎవరైనా ఎన్ హెచ్ ఎస్ కి ఫిర్యాదు చేయవచ్చు అన్నారు.


# ఇంటింటి సర్వేను పర్యవేక్షించిన మాస్ మీడియా అధికారి అనిల్




వరంగల్, ఏప్రిల్ 28(ఉదయం జిల్లా ప్రతినిధి) :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ఇంటింటి సర్వే క్యాన్సర్, పాలియాటివ్ కేర్ నిర్వహిస్తున్న సుందరయ్య నగర్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ లో పర్యటించి పర్యవేక్షించినారు. అనంతరము క్యాన్సర్ రావడానికి ప్రధానమైన కారణాలు శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు ఉండడం, రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం, ఉప్పు అధికంగా ఆడే పదార్థాలు తీసుకోవడం, పండ్లు పాలను తగినంతగా తీసుకోకపోవడం, పొగాకు వాడడం ,మద్యం సేవించడం, రేడియేషన్కు గురికావడం, పర్యావరణ కాలుష్య కాలుష్యం కూడా దారితీస్తుందని తెలిపినారు. క్యాన్సర్ లక్షణాలు అజీర్ణము, గుండెలో మంట ,రాత్రిళ్ళు ఎక్కువ చెమట పట్టడం, గొంతు ముక్కు నుండి రక్తం కారడం, దగ్గు మానకుండా రావడం ,ఊపిరి ఆడక పోవడం, ఆకలి మందగించడం ,బరువు తగ్గడం ,మింగడంలో ఇబ్బంది ఉండడం ,మూత్రంలో మల విసర్జనలో రక్తం పడడం, నోటి లోపల తెలుపు ,ఎరుపు బొబ్బలు రావడం ,శరీరంలో కనితలు ఏర్పడడం, రొమ్ము చనుమొనల్లో, చర్మంలో మార్పులు రావడం మొదలగునవి ఉంటాయని వివరించడం జరిగినది. క్యాన్సర్ సాధారణంగా నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తులు క్యాన్సర్ మొదలగునవి వస్తాయని తెలిపినారు. ప్రజలు పై లక్షణాలు ఏమైనా ఉంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సహకరించి ఉచితంగా పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి నుండి కదలలేని రోగులకు ఇంటి వద్దనే పాలియాటివ్ కేర్ ద్వారా చికిత్సలు అందిస్తున్నారని తెలిపినారు. మరియుఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, చర్మవ్యాధులు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగినది .ప్రతి ఆరోగ్య మందిరంలో ఓ ఆర్ ఎస్ కార్నర్ నిర్మించాలని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని, ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టిలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ ,సి ఓ వైకుంఠం, ఆశా కార్యకర్తలు నిర్మలా,విజయ మొదలగువారు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**ఎస్పి రోహిత్ రాజు ఐపీఎస్**





ఏప్రిల్ 28 దమ్మపేట, (ఉదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సోమవారం సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందాలు,పేకాట,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి అని అదే విధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి అని ఆయన అన్నారు .ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు, పేకాట, బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి చట్టం పై అవగాహన సదస్సు

**భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం**
**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





పెద్దవంగర, ఏప్రిల్ 28 (ఉదయం ప్రతినిధి): భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం అమలులోకి తెచ్చిందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు తొర్రూరు ఆర్డీవో గణేష్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. సదస్సు ముఖ్య అతిథిగా కలెక్టర్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరబ్రహ్మాచారీ హాజరయ్యారు. కార్యక్రమాన్ని తెలంగాణ గీతం ఆలపించి, పీపీటీ చదివి, చట్టంలోని అంశాలను రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న భూభారతి చట్టం చారిత్రాత్మకమన్నారు. సులభరీతిలో, అత్యంత పారదర్శకంగా ఈ నూతన చట్టాన్ని ప్రభుత్వం రూపొందించిందని వెల్లడించారు. భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ధరణి వలన భూ సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారానికి నోచుకోలేదని, కోర్టు ను ఆశ్రయించలేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. భూభారతి ఆర్.ఓ.ఆర్ చట్టం- 2025 ద్వారా భూ సమస్యల పరిష్కారానికి వివిధ సెక్షన్లను రూపొందించి, తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో మూడంచెల పరిష్కార మార్గాలను రూపొందించినట్లు తెలిపారు. దీనితో పాటుగా ఉచిత న్యాయ సేవలను సైతం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో గ్రామ పరిపాలన అధికారులను, సర్వేయర్లను నియమించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ.. నూతన చట్టంతో రెవిన్యూ రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉంటాయన్నారు. ధరణి కాలంలో న్యాయమైన చిన్న చిన్న వారసత్వ, హద్దుల పంచాయితీలు, పేరు మార్పు, చేర్పులు తదితర భూ సమస్యలను పరిష్కరించే అధికారము రెవెన్యూ అధికారులకు లేదని, కానీ ఈ చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న రైతు యొక్క భూ సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. రైతులు భూభారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ సర్వే ల్యాండ్ ఏ.నరసింహ మూర్తి, తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ రామచంద్రయ్య శర్మ, కాంగ్రెస్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, పొడిశెట్టి సైదులు గౌడ్, బానోత్ సీతారాం నాయక్, అనపురం శ్రీనివాస్, డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, బోనగిరి లింగమూర్తి, గద్దల ఉప్పలయ్య, యాకయ్య, సంపత్, మురళీధర్, ఎంఈవో లు, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలపై అవగాహన ర్యాలీ



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు సోమవారం మహాదేవపూర్ పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలపై అవగాహన కల్పిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు సంబంధించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో అంతర్జాతీయ సహకార సంవత్సరం కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు 2025 సంవత్సరం కు సంబంధించి ప్రతి నెల సహకార సంఘాలు రైతులకు ప్రజలకు అందించే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని దానిలో భాగంగానే నేడు మహాదేవపూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు అందించే సేవల గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందని వెల్లడించారు,మహాదేవపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులు ప్రజలు అభివృద్ధి చెందే విధంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ వ్యవసాయ సహకార సంఘం సీసీ రాజబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ ఖాన్,కట్కూ0 అశోక్, వామన్ రావు, ధర్మయ్య, తో పాటు రైతులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోటకొండ రోడ్డు పనులు పూర్తి చేయండి

## సిపిఐఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) నారాయణపేట జిల్లా అప్పంపల్లి నుండి మహబూబ్నగర్ జిల్లా కోయిలకొండ మండల కేంద్రం వరకు గత ప్రభుత్వ హయాంలో డబల్ రోడ్డు మంజూర అయింది. ఇట్టి రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ కి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పక్ పల్లి నుండి కోయిలకొండ వరకు డబుల్ రోడ్డు మంజూరు అయింది.కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు అసంపూర్తిగా కావడం జరిగిందని వెంటనే ఈ రోడ్డు పనులను ప్రారంభించాలని వారు అదనపు కలెక్టర్ ను కోరారు. నారాయణపేట జిల్లా కేంద్రం నుండి మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి రోడ్డు సౌకర్యం కలిగినటువంటి రోడ్డును ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వెంటనే ఈ పనులను ప్రారంభించాలని వారు కోరారు. సంవత్సరం కిందట పూర్తి కావాల్సిన రోడ్డు ఇప్పటికి కాంట్రాక్టర్ పూర్తి చేయకుండా బిల్లు రాలేదని, బిల్లు వచ్చిన తర్వాత రోడ్డుని ప్రారంభిస్తారని పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని వారు కాంట్రాక్టర్ పై అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రానికి వచ్చే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా ఉందన్నారు. రోడ్డు సరిగ్గా లేని కారణంగా అనేకచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,ఆటోలు టూవీలర్లు రోజువారిగా రిపేరు లోకి వస్తున్నాయని, రోడ్డు గుంతల మయం కావడంతో వాహనదారులకు వాహనాలు నడపడం భారంగా మారిందని, అనారోగ్యం పాలవుతున్నటువంటి పరిస్థితి కూడా ఇక్కడ జరుగుతుందని వారు పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు అదనపు కలెక్టర్కు ఇచ్చిన లో పేర్కొన్నారు. ఇందుకు స్పందించిన అదనపు కలెక్టర్ రోడ్డు కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చినట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు యాదగిరి, డివిజన్ నాయకులు హాజీ మల్లన్, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, మాస్ లైన్ పార్టీ నాయకులు సౌదం సుధాకర్, వెంకటయ్య, మిట్టే కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతోనే రైతుల భూ సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి , సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సత్తుపల్లి పట్టణం-రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో 2025 భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందని, భూ వివాదాల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని, నూతన చట్టం భూ భారతి గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు.ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్ ఓ ఆర్ తెచ్చిందన్నారు..ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి 2025 చట్టంలో చాలా పకడ్బందీగా ఏర్పాటు చేశారని తెలిపారు..ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో తీసుకుని రాబోతుందని పేర్కొన్నారు..భూముల రికార్డుల్లో ఏదైనా తప్పులు జరిగి ఉంటే ఈ చట్టం ద్వారా సవరణకు అవకాశం కల్పిస్తారన్నారు..భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు..ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉంటుందన్నారు.ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్ను గడువులో పూర్తిచేయడం,హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం,నిబద్ధతతో పని చేస్తుందని ఖమ్మం ఎంపీ, సత్తుపల్లి ఎమ్మెల్యే,ఖమ్మం కలెక్టర్ తెలిపారు .భూసమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు,ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూముల పై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని, భూభారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ఈ చట్టం పై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ , సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్ ,సత్తుపల్లి ఎంపీడీఓ సీనియర్ నాయుకులు చల్లగుళ్ళ నరసింహారావు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి కాపాడుతుంది

## మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ



వెల్దండ ఏప్రిల్ 28 (వు దయం ప్రతినిధి) పేదల ఆరోగ్యాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి కాపాడుతుందని పోతే పెల్లి గ్రామ మాజీ సర్పంచ్ వావిల వెంకటమ్మ పేర్కొన్నారు మండల పరిధిలోని పోతే పెల్లి గ్రామానికి చెందిన అప్పల గున్నమ్మ, అర్కపల్లి కిష్టమ్మ కు సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్ అందజేశారు ఈ కార్యక్రమంలో పోతేపల్లి మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ, మాజీ ఉప సర్పంచ్ తాండ్ర పెద్ద సైదయ్య , చలమళ్ళ బుచ్చయ్య గౌడ్, తాండ్ర వెంకటయ్య, వగ్గు కృష్ణయ్య, %ఖ%. పెద్ద వెంకటయ్య, తర్ణికంటి అంజయ్య, తాండ్ర సాయిబాబు, మట్టయ్య , తాండ్ర మహేష్, పేరపకుల కిష్టయ్య ,అక్కి శేఖర్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైంది టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ రెడ్డి...



చంద్రుగొండ, ఏప్రియల్ 28:( వుదయం ప్రతినిధి ) జర్నలిస్టుల సమస్యల పరిష్కరించటంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్) రాష్ట్ర కార్యదర్శి కే. అనిల్రెడ్డి విమర్శించాడు. సోమవారం చంద్రుగొండలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటి ఆద్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించాడు. ఈ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి,చంద్రుగొండ మండలాల జర్నలిస్టుల సమావేశంలో అనిల్రెడ్డి మాట్లాడుతూ..... అర్హులైనా జర్నలిస్టులందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఆలోచించి పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే జర్నలిస్టులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అక్రిడేషన్ల మంజూరిలో సైతం ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. ప్రశ్నించేతత్వం కలిగిన జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని, ప్రభుత్వం అటువంటి చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశాడు. వచ్చే నెలలో జరిగే టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహసభలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్మెంబర్ రామిశెట్టి సైదయ్య, సీనియర్ సభ్యులు నేరేళ్లకుంట సుధాకర్రావు, బొగ్గుల శివనాగిరెడ్డి, ఆకుల శివ, కుంజా వెంకటేష్, సయ్యద్ రబ్బాని, ఎండి పాషా, తాళ్లూరి రాందాసు, వీరరాఘవ, రమేష్, ప్రసాద్, పాల్గొన్నారు...

# యువత సన్మార్గంలో నడవాలి

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వు దయం ప్రతినిధి) యువత సన్మార్గంలో నడవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్ మరియు ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమేల మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుతో కలిసి ఎస్పీ వాలీబాల్ ఆడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమేల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిబిర%శీ% ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యువత మావోయిస్ట్ ల మాయ మాటలు నమ్మవద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు .ఈ టోర్నీలో మహారాష్ట్ర గచ్చిరోలి, చతిస్గడ్ బీజాపూర్, ములుగు, భూపాలపల్లికి చెందిన మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్, కాటారం సిఐ లు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమేల ఎస్సై రమేష్, ఎస్సైలు పవన్, తమాషా రెడ్డి, మహేందర్ నరేష్, శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ 28 ఏప్రిల్ (వు దయం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ కార్తీక్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 31 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, తో కలిసి పంపిణీ చేశారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎమ్మెల్యే హామీలు ఇచ్చారు కానీ పూర్తి చేయలేకపోయారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన వాగ్దానాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, సన్న బియ్యం పంపిణీ, అమలు చేసిందని ప్రతిపక్షాలు చెబుతున్న అబద్ధపు ప్రచారాలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని సూచించారు మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసంపూర్తి నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కేశ మల్ల కృష్ణ, రాజశేఖర్,, నాయకులు పుల్లయ్య, శంకర్ నాయక్, రషీద్, అలీ, శ్రీను యాదవ్, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శీను, పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# భూ భారతి చట్టంతో భూముల వివరాలు సమగ్రంగా నమోదు చేయబడతాయి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ







జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) భూ భారతి చట్టంతో భూ దార్ కార్డులు జారీ జరుగుతుందని, భూముల వివరాలు సమగ్రంగా నమోదు చేయబడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి నూతన రెవెన్యూ చట్టం ధరణి చట్టంలోని వ్యత్యాసాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి అవసరమైన ధరణి స్థానంలో నూతన చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలలో రైతులు, మేధావులు, ప్రజల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ చట్టం చేసేముందు ప్రభుత్వం రైతుల కష్టం గురించి ఆలోచించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వివిధ రాష్ట్రాల్లో అమలులో ఉన్న చట్టాలను కూలంకషంగా అధ్యయనం చేసి ఈ నెల 14వ తేదీన అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా 4 జిల్లాలలో 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే మన జిల్లాలోని 12 మండలాల్లో భూ భారతి చట్టం అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో మన జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరణిలో ఏదేని పొరపాటు జరిగితే సరిచేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టు కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.అంతకు ముందు భూ భారతి చట్టంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటా.. పాటలు ద్వారా అవగాహన కల్పించారు.ఈ అవగాహన సదస్సులో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రీ పాల్, నాయబ్ తహసీల్దార్. కృష్ణ, పిఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట రాజబాబు, కట్కూ0అశోక్, వామన్ రావు,అధికారులు ప్రజలు పాల్గొన్నారు.


# అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ 28 ఏప్రిల్ (వు దయం ప్రతినిధి) అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో సోమవారం తాసిల్దార్ కార్తీక్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రాష్ట్ర పొల్యూషన్ కమిటీ మెంబర్ బాలాజీ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 31 లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్, మట్ట వెంకటయ్య గౌడ్, తో కలిసి పంపిణీ చేశారు సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎమ్మెల్యే హామీలు ఇచ్చారు కానీ పూర్తి చేయలేకపోయారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన వాగ్దానాల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, సన్న బియ్యం పంపిణీ, అమలు చేసిందని ప్రతిపక్షాలు చెబుతున్న అబద్ధపు ప్రచారాలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తిప్పి కొట్టాలని సూచించారు మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసంపూర్తి నిర్మాణ పనులకు నిధులు కేటాయించాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే త్వరగా నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు కేశ మల్ల కృష్ణ, రాజశేఖర్,, నాయకులు పుల్లయ్య, శంకర్ నాయక్, రషీద్, అలీ, శ్రీను యాదవ్, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శీను, పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు


# భూ భారతి చట్టంతో రైతులకు మేలు,

## భూ భారతి చట్టం తో పరిష్కారం కానున్న రైతుల భూ సమస్యలు. జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి,



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట్ మండల కేంద్రం లో గల రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి చట్టం -2025 అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేంద్ర బోయి, హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,%ొ% రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుంది. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ పటిష్టం చేయుటకు ప్రతి గ్రామం లో గ్రామ పరిపాలన అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోనున్నట్లు, తద్వారా భూ భారతి చట్టం అమలుతీరును పర్యవేక్షించునున్నట్లు, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు . అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ భూభారతి చట్టంపై వివరంగా ప్రజలకు తెలియజేశారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్ డి వో సురేష్, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, తహసిల్దార్,వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ముఖద్వారా ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డికి ఆహ్వానం



వెల్దండ 28 ఏప్రిల్ (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన గుండాల అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ ముఖద్వారా ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా సోమవారం నిర్మాణ దాత రామస్వామి గౌడ్ మరియు ఆలయ అర్చకులు శివశర్మ, సంతోష్ శర్మ, సురేష్ శర్మ, లు ఎమ్మెల్యేను కలిసి వేదమంత్రాలతో ఆశీర్వదించి ఆహ్వాన పత్రికలను అందజేశారు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సంజీవ యాదవ్ పర్వత రెడ్డి, వెంకటయ్య గౌడ్, తదితరులు ఉన్నారు

## ముగిసిన క్రికెట్ టోర్నీ...

**విజేతలకు బహుమతుల ప్రధానం...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ గీతా విద్యాలయం గ్రౌండ్ లో జగిత్యాల జిల్లా గంగపుత్ర సంఘం ఎన్ఆర్ఐ గంగ పుత్ర ఆద్వర్యంలో గంగపుత్ర భీష్మ క్రికెట్ ట్రోఫీ 2025 ముగింపు కార్యక్రమంలో పాల్గొనీ విన్నర్ కోరుట్ల రన్నర్ జగిత్యాల టీమ్ లకు బహుమతులు ప్రధానం చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో స్నేహ భావం మానసిక ఉల్లాసం శారీరక ధారుద్యం పెంపొందుతుంది బంధుత్వం బలోపేతం అవుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం నాయకులు అడువాల లక్ష్మణ్ అరవింద్ ఆరుముల్ల పవన్ మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ తిరుపతి రాజేశం నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం ప్రాణదానం...

**కోరుట్ల సేవాదళ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రక్తదానం...**



కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శివ సాయి ఆస్పత్రిలో స్థానిక పట్టణానికి చెందిన కాసుల గంగుబాయికి అత్యవసర పరిస్థితులు ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా కోరుట్ల సేవాదళ్ అధ్యక్షులు పుప్పాల నాగరాజుకు విషయం తెలుపగా నాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న సేవాదళ్ సహాయ కార్యదర్శి జిల్లా ఉదయ్ 8వ సారి అదేవిధంగా భూతం భీమయ్య 13 వ సారి తమ రక్తాన్ని దానం చేశారు వీరు గతంలో కూడా అత్యవసర సమయంలో దూర భారం చూడకుండా హైదరాబాద్ కరీంనగర్ జగిత్యాల వంటి పట్టణాలలో అత్యవసర సమయాల్లో వెళ్లి రక్త దానం చేశారు ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఉదయ్ భీమయ్య లను ఆసుపత్రి వైద్యులు రోగి బంధువులు తదితరులు అభినందించారు

## అరటిపండ్ల దుకాణదారునికి 2 వేల రూపాయల జరిమానా..



మేట్ పల్లి ఏప్రిల్ 28 (వుదయం విలేఖరి) నేషనల్ హైవే పై అరటి పండ్ల దుకాణం పెట్టినందుకు మున్సిపల్ అధికారులు 2 వేల రూపాయల జరిమానా విధించారు మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో నేషనల్ హైవే రోడ్డుపై అరటిపండ్ల దుకాణాలు కర్బూజా బండ్లు రోడ్డుపై పెట్టి ప్రజలకు ఇబ్బందులు చేస్తున్నందుకు 2 వేల రూపాయల జరిమానా విధించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ అరటిపండ్ల బండ్లు కర్బూజా బండ్లు జ్యూస్ పాయింట్ రోడ్డుపై ముందుకు వచ్చి బండ్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది చేసినచో మున్సిపల్ చట్టం ప్రకారం పట్టిన చర్యలు తీసుకొని వేయించడం జరుగుతుందని తెలిపారు దుకాణంలో ఉండే వస్తువులను బయటపెట్టి ప్రజలకు ఇబ్బంది చేసినచో చర్యలు తీసుకోబడునున్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ముజీబ్ నాయక్ మహిపాల్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్టంలో మాదిగలకు 9శాతం రిజర్వేషన్...

ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు...



మెట్ పల్లి ఏప్రిల్ 28 (వుదయం విలేఖరి) సోమవారం తెలంగాణ రాష్టంలో మాదిగలకు 9 శాతం రిజర్వేషన్ కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏర్పాటు చేసే విజయోత్సవ సంబరాలలో పాల్గొనేందుకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో కోరుట్ల నియోజకవర్గంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మిఠాయిలు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో మెట్ పల్లి పట్టణానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు షేర్ భరత్ అధ్యక్షులు గోరే రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలి...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్.**
**ధాన్యం కొనుగోలు కేంద్రాలను మేడిపల్లి మండలంలోని కొండాపూర్ పిఎసిఎస్ కాచారం ఐకెపి వరి ధాన్యం కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) యాసంగి పంటలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు సోమవారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామం కాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలన్నారు కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లోగా రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ సెంటర్ నిర్వాహకులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జివాకర్ రెడ్డి తహసిల్దార్ వసంత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ సీనియర్ నాయకున్ని కలిసిన మండల బీజేపీ అధ్యక్షులు మారుతి



కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి సోమవారం జిల్లా సీనియర్ నాయకులు ఏద్మాల వినోద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బిజెపి పార్టీ గురించి పలు సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ అధ్యక్షులు ప్రవీణ్ పల్లె గంగాధర్ గౌడ్ బత్తిని మహేష్ గాంధారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మోప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు...

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...**
**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) మేప్మా ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ 15వ వార్డు శంకులపల్లిలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 15వ వార్డులో 85 లక్షలతో అత్యంత ఆవశ్యకం కలిగిన డ్రైనేజీ నిర్మాణం చేశామని వార్డులో వాటర్ ట్యాంక్ ఏర్పాటు తో మంచినీటి సరఫరా తొలగిపోయిందని జగిత్యాల అభివృద్ధికి ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానన్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం నిరుపేదలకు వరం లాంటిదని పట్టణ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు ఏకకాలంలో 20 వేల కోట్ల రుణ మాఫీ అమలు చేసిన రాష్టం దేశంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు సన్న వడ్లకు 500 బోనస్ తో రైతులకు లబ్ది చేకూరిందని రైతు పక్ష పాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఈకార్యక్రమంలో కమిషనర్ స్పందన గిరి నాగభూషణం అడువాల లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ బాల ముకుందం తోట మల్లికార్జున్ మెప్మ ఏఓ శ్రీనివాస్ ఏఈ అనిల్ చెట్పల్లి సుధాకర్ బోడ్ల జగదీష్ కుసరి అనిల్ కూతురు రాజేష్ పిట్ట ధర్మరాజు కత్రోజ్ గిరి శరత్ రావు ములసపు మహేష్ ఏనుగుల రాజు లింగారెడ్డి కుసరి రాజు రంగు మహేష్ రవి రవి శంకర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే జారె



ఏప్రిల్ 28 అశ్వరావుపేట (వుదయం ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేస్తూ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా సోమవారం రోజు అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అధ్యక్షతన రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ అధికారులతో కలసి ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించారు తదనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించిన పొంగులేటి, అశ్వరావుపేటలోని వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆఫ్ గ్రేడ్ చేస్తూ నూతనంగా నిర్మించిన భవన సముదాయాలను ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భవనాలు ఉన్నవారే ఇందిరమ్మ ఇండ్లకు అర్హులా.?



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) భవనాలు ఉన్నవారే ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల అనే చర్చలు మహాదేవపూర్ మండలంలోని ప్రజలలో జరుగుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అధికారుల నిర్లక్ష్యంతో కాస్త నవ్వుల పాలౌతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇళ్లు లేని నిరుపేదలకు నీడ కల్పించే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో అధికారులు సర్వే నిర్వహించారు. అనంతరం మండల వ్యాప్తంగా ఇద్దరమ్మ ఇళ్ళు మంజూరైనట్లు తెలిపారు. దీంతో అర్హులను గుర్తించేలా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసారు. దీంతో పక్కా ఇల్లు పొందాలని ఆశతో కమిటీ సభ్యుల వద్దకు ఆధార్ కార్డులతో వెళ్లిన వారిలో కొందరికి చుక్కెదురవుతోంది మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో తయారుచేసి లిస్టులో ఇందిరమ్మ ఇల్లు పొందినట్లు చూపిస్తూ ఉండడం తో తాము ఎలాంటి ఇందరమ్మ ఇల్లు పొందలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే కాక జీవన ఉపాధి కోసం టాక్స్ ప్లేట్ వాహనాలు కొనుక్కొని జీవిస్తుంటే వారి పేర్లు పై వాహనం ఉందంటూ ఇందిరమ్మ ఇంటికి అర్హులు కాదని జాబితా తయారు చేశారని పలువురు బాధితులు వాపోతున్నారు అదే కాక భవనాలు ఉన్న వారి పేర్లు అర్హులు అనే సర్వే లిస్ట్ లో ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి కమిటీ సభ్యులు సైతం తమ సొంత పేర్లతో పాటు భవనాలు ఉన్న వారి పేర్లను ఇందిరమ్మ ఇండ్లకు అర్హులని ఎంపిక చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి అధికారులు ఇందిరమ్మ సర్వే నిర్వహించినప్పుడు నిర్లక్ష్యం వహించారని ప్రజలు ఆరోపిస్తున్నారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు జిల్లా కలెక్టర్ ఈ విషయంపై స్పందించి మహాదేవపూర్ మండలంలో మళ్లీ సర్వే జరిపించి అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు అందించాలని ప్రజలు కోరుతున్నారు..?

## భూ భారతి చట్టంతో రైతులకు మేలు...

**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**
**మేడిపల్లి మండలంలోని రైతు వేదిక లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు సోమవారం మేడిపల్లి మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పరుచుకోవాలన్నారు పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందన్నారు భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని రైతులకు భూ హక్కు దారులకు ఉచిత న్యాయ స్థానం అందుబాటులో ఉంటుందన్నారు భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పిల్ చేసుకునే అవకాశం ఉందన్నారు వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు భూముల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందన్నారు భూ భారతి లో సులభమైన మోడల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జివాకర్ రెడ్డి మేడిపల్లి మండల తహసీల్దార్ వసంత ఎంపీడీవో రైతులు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన...

**భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి**



కోరుట్ల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలోని బాదుగుణ గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు బాదుగుణ గ్రామంలో 15 నుంచి 20 రోజుల క్రితం మ్యాచర్ వచ్చి కుప్పలు చేసి ఉంచడం జరిగింది కానీ ఆదివారం కొనుగోలు ప్రారంభించడం జరిగిందని రైతులు వాపోతున్నారన్నారు ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 20 రోజులు గడిచిన ఇప్పటికి పూర్తి స్థాయిలో జిల్లాలో తూకాలు ప్రారంభించకపోవడం ఒక పక్క అకాల వర్షాలు ఉన్నాయని వాతావరణ హెచ్చరికలు జారీ చేస్తున్నా ఆదివారం జిల్లాలో అక్కడక్కడ అకాల వర్షాలతో వరి ధాన్యం కుప్పలు తడిచిపోవడం జరిగింది కనుక వెంటనే జిల్లా అధికారులందరూ కూడా క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేసి గన్ని బ్యాగుల కొరత లారీల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలోకి కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులు నష్టపోకుండా చూడవలసిన బాధ్యత అధికారుల పై ఉందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాజు నాగ సురేష్ కంఠం సాయికుమార్ కస్తూరి గంగాధర్ శివ పద్మాకర్ రాజు నవీన్ సుధాకర్ రవి మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## రాఘువేంద్ర పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



జన్నారం, ఏప్రిల్ 28(వుదయం విలేఖరి) జన్నారం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఆదివారం రోజున యు.కె.జి. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించి, వారిని ఒకటవ తరగతి లోకి ప్రమోట్ చేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర విద్యాసంస్థల గ్రూప్ చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లలు చదువులతో పాటు అన్ని రకాలుగా ఎదగాలంటూ చిన్నారులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, డీన్ హేమలత షిండే, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాల కేంద్రంలో ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరం



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మ శక్తిని వెలిక్కి తీసేందుకు చిన్నారులు చదువుతో పాటు బాలకేంద్రంలో సాంప్రదాయ కళలు నేర్చుకోవాలని సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం వినాయక నటరాజ సరస్వతిమాత చిత్రపటాలకు పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతు చిన్నారులు వేసవి సెలవులను వృధా చేయాకుండా బాలకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు సాయంత్రం 5గంటలనుండి 7గంటల వరకు సీతార్ తబలా గాత్రం కీ-బోర్డ్ రిదం ప్యాడ్ భరతనాట్యం జానపద నృత్యం నేర్పబడునని ఎస్సి ఎస్టీ విద్యార్థులకు సంవత్సరానికి 20,రూపాయలు ఓసి బిసి విద్యార్థులకు 50,అడ్మిషన్ ఫీజు ఉంటుందని ఆసక్తి గల విద్యార్థులు పేర్లు నమోదు చేసువాలని కోరారు. ఈకార్యక్రమం లో బాలకేంద్ర సిబ్బంది వసంత్ కుమార్ జ్ఞానామృత సంగనర్సింహులు పాల్గొన్నారు.

## డెలివరీ బాయ్స్ తో అక్రమంగా వసూలు చేయిస్తున్నారా.?



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 28(వుదయం ప్రతినిధి) గ్యాస్ డెలివరీ బాయ్స్ లతో అక్రమంగా వసూలు చేయిస్తున్నారా అని ఎమ్మార్పీఎస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆరోపిస్తూ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు మహాదేవపూర్ మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ అవినీతికీ కేరాఫ్ అడ్రస్ గా ఓ అధికారి విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు గ్యాస్ డెలివరీ బాయ్స్ లతో వినియోగదారుల వద్ద నుండి సిలిండర్ కు ప్రభుత్వ ధర కంటే అదనపు వసూలు చేస్తున్నారని అన్నారు ఈ విషయంపై బాధితులు ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాల నాయకులు పత్రికా ప్రకటనల ద్వారా తెలిపినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు సివిల్ సప్లై కి సంబంధించిన సన్న బియ్యంలో సైతం కమిషన్ల కోసం ఆ అధికారి అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు గిరిజన సహకార సంస్థలు అభివృద్ధి చేయాల్సిన అధికారి యదేచ్చగా సహకార సంస్థని కుంటుపడేలా చేస్తున్నారని అభివృద్ధి వైపు నడిపించాల్సిన సంస్థను తమకు ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరించడం సరైంది కాదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు గిరిజన సంస్థలో జరిగే అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకొని సంస్థను కాపాడాలని డిమాండ్ చేశారు

# బిజినెస్




## లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. కానీ ఈ కంపెనీ షేర్లు నష్టాల్లో.

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ సూచీలు రాణిస్తున్నాయి. సెన్సెక్స్ 130 పాయింట్ల లాభంతో స్టార్ట్ కాగా.. నిఫ్టీ 24,100 దగ్గర మొదలైంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ఇండ్ బ్యాంక్, ఎంఅండ్ఎం, సన్‌ఫార్మా, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ, ఎన్టీపీసీ, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. మారుతీ సుజుకీ, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. మార్కెట్ రోజులో ఎగువ స్థాయిలో ట్రేడవుతోంది. నిఫ్టీ 250 పాయింట్లకు పైగా పెరిగింది. బ్యాంక్ నిఫ్టీ దాదాపు 1.5% పెరిగి 750 పాయింట్లు పెరిగింది. మిడ్‌క్యాప్ దాదాపు 1.5% పెరిగింది. సెన్సెక్స్ 1,000 పాయింట్లు పెరిగి 80,200 దాటింది. ఈ క్రమంలో ప్రస్తుతం రిలయన్స్, భారత్ ఎలక్ట్రిక్, సన్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, శ్రీరామ్ ఫైనాన్స్, HCL టెక్, ఎటర్నల్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి.

ఈ రికార్డు పెరుగుదల అనేక ఆర్థిక సూచికలు, షేర్ బాజార్లలో ప్రగతిని సూచిస్తూ, ప్రముఖ రంగాలలో వృద్ధిని చూపిస్తోంది. నికర లాభాలు, పలు కీలక రంగాలలో పాజిటివ్ పనితీరుతో, మ్యూచువల్ ఫండ్స్, ఇన్వెస్టర్ల మధ్య నమ్మకం కూడా పెరిగింది.

## మే 21న మార్కెట్లో సందడి

**చేయనున్న టాటా మోటార్స్..**

టాటా మోటార్స్ మే 21న పెద్ద సందడి చేయబోతోంది. కంపెనీ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ లాంచ్ చేసనుంది. టాటా మోటార్స్ ఈ కారు మే 21న మార్కెట్లోకి వస్తుందని కంపెనీకి సంబంధించిన వర్గాలు తెలిపాయి. టాటా ఆల్ట్రోజ్ ఒక ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు. ఇది క్రాస్‌ఓవర్ హ్యాచ్‌బ్యాక్ కూడా. మార్కెట్లో ఇది మారుతి బాలెనో, మారుతి స్విఫ్ట్ వంటి కార్లతో నేరుగా పోటీపడుతుంది. దీని ఫేస్‌లిఫ్ట్ వెర్షన్ కోసం చాలా కాలంగా ఎదురుచూస్తోంది. ఇది ఇప్పుడు పూర్తి కానుంది. ఈసారి డిజైన్‌తో పాటు, టాటా ఆల్ట్రోజ్‌లో అనేక ఇతర మార్పులను చూడవచ్చు. ఇటీవల దాని అనేక షాట్లు కూడా బయటపడ్డాయి. దీనిలో మీరు కొత్త హెడ్‌లైట్‌ను చూడవచ్చు. టాటా నెక్సాన్, హారియర్‌లలో కూడా ఇలాంటి మార్పులు చేయనుంది. టాటా ఆల్ట్రోజ్ గ్రిల్, బంపర్ కూడా అప్‌డేట్ చేసినట్లు తెలుస్తోంది. ఇది మునుపటి కంటే స్పోర్టియర్ లుక్‌ని ఇస్తుంది. ఇది మాత్రమే కాదు.. మీరు కొత్త టాటా ఆల్ట్రోజ్‌లో 6-ఎయిర్‌బ్యాగ్‌లను ప్రామాణికంగా పొందవచ్చు. ఈ కారులో వెంటిలేటెడ్




సీట్లను కంపెనీ అందించగలదు. అదే సమయంలో దాని పెట్రోల్, డీజిల్, CNG పవర్‌ట్రెయిన్‌లో పెద్దగా మార్పు ఉండదు. దీనికి జోడించగల ఒక పెద్ద కొత్త ఫీచర్ కెమెరా ఆధారిత ADAS. ఈ ఫీచర్ ఇప్పుడు రూ. 10 లక్షల కంటే తక్కువ ధర ఉన్న అనేక కార్లలో అందుబాటులో ఉంది. అయితే దీని గురించి కంపెనీ అధికారికంగా ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఈ విషయాలన్ని లీక్ అయిన వివరాలు మాత్రమే. కంపెనీ నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. అయితే, టాటా పోర్ట్‌ఫోలియోలో ఎలక్ట్రిక్ మోడల్ అందుబాటులో లేని ఏకైక కారు ఆల్ట్రోజ్. ఇది కాకుండా, టాటా నెక్సాన్, టియాగో, టిగోర్, పంచ్, కర్వ్ వంటి దాని పోర్ట్‌ఫోలియోలోని దాదాపు అన్ని మిగిలిన కార్లు కూడా ఎలక్ట్రిక్ వెర్షన్లలో వస్తాయి.

## గ్లోబల్ టాప్ 25 క్లబ్‌లోకి రిలయన్స్




ముకేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండిస్టీస్ (ఆర్ఐఎల్) గ్లోబల్ టాప్ 25 విలువైన కంపెనీల్లో ఒక్కటిగా చేరింది. 118 బిలియన్ డాలర్ల నికర విలువ (రూ.10 లక్షల కోట్లు)తో మైక్రోసాఫ్ట్, అల్ఫాబెట్, సౌదీ ఆరామ్కో సరసన చేరింది. చమురు నుంచి టెలికం రంగాల్లో రాణిస్తోన్న ఆర్ఐఎల్ అంతర్జాతీయంగా 21వ అత్యంత విలువైన కంపెనీగా నిలిచిందని బ్లూమ్‌బర్గ్ డాటా వెల్లడించింది. రిలయన్స్ మార్కెట్ కాపిటలైజేషన్ 140 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది టోటల్ ఎస్ఎ, బిపి పిఎల్‌సి కంటే ఎక్కువ. నిఫ్టీ 50లోని 19 కంపెనీల మార్కెట్ విలువతో సమానం. 2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4) ఫలితాలను రిలయన్స్ ఇండిస్టీస్ శుక్రవారం ప్రకటించింది. కంపెనీ లాభాలు 2.4 శాతం పెరిగి రూ.19,407 కోట్లకు చేరినట్లు తెలిపింది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకి రూ.5.5 డివిడెండ్ ప్రకటించింది. మొత్తం ఆదాయం రూ. 2.4 లక్షల కోట్ల నుంచి రూ. 2.6 లక్షల కోట్లకు చేరింది. 2025 మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి ఆర్ఐఎల్ నికర లాభాలు రూ.69,648 కోట్లకు చేరింది. కంపెనీ నికర విలువ రూ.10 లక్షల కోట్లతో రికార్డు నెలకొల్పింది. గతేడాది ప్రపంచ వ్యాపారం సమస్యాత్మకంగా నిలిచిందని రిలయన్స్ ఇండిస్టీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీ అన్నారు. బలహీన ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో మెరుగైన పనితీరును కనబర్చినట్లు తెలిపారు.

## విమానయానం ప్రియం..!

### అంతర్జాతీయ రూట్లలో 12 శాతం ఛార్జీల పెంపు

అంతర్జాతీయ ప్రయాణాలు చేసే వారిపై మరింత భారం పెరగనుంది. పహెల్గాం ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో పాక్ ఆ దేశ గగనతలాన్ని మూసివేసింది. దీంతో భారత్‌లో రిజిస్టర్ అయిన అన్ని విమానాలతోపాటు ఇక్కడి యాజమాన్యంలో ఉన్న విమానాలు పాక్ గగనతలం గుండా ప్రయాణించేందుకు అనుమతి లేదు.

యూరప్, అమెరికా, మిడిల్‌ఈస్ట్ తదితర దేశాలకు పాక్ గగనతలంపై నుంచి భారత విమాన సర్వీసులు వెళ్లే అవకాశాలు లేకపోవడంతో చుట్టూ తిరిగి ప్రయాణించడంతో వ్యయాలు పెరిగాయి. ఆయా భారాన్ని ప్రయాణికులపై వేయాలని విమాన సంస్థలు నిర్ణయించాయి. దాదాపు 8 శాతం నుంచి 12 శాతం వరకు పెంచనున్నట్లు తెలుస్తోంది. భారత్ నుంచి ఉత్తర



అమెరికా, బ్రిటన్, యూరప్ తదితర దేశాలకు వెళ్లే అంతర్జాతీయ ప్రయాణికుల సమయం మరింత పెరిగిందని ఇప్పటికే ఎయిర్ ఇండియా, ఇండిగో లాంటి సంస్థలు తమ ప్రయాణికులకు సమాచారం ఇస్తున్నాయి. అమెరికా, యూరోపియన్ దేశాలకు వెళ్లే విమాన ప్రయాణ సమయం 2 గంటల నుంచి 2.5 గంటల వరకు పెరిగిందని ఓ పైలట్ తెలిపారు. దీంతో చమురు, నిర్వహణ వ్యయం పెరగడంతో విమాన ఛార్జీలను పెంచాలని ఆయా సంస్థలు భావిస్తున్నాయన్నారు. ఢిల్లీ, అమృత్‌సర్, జైపూర్, లక్నో, వారణాసి తదితర నగరాల నుంచి ప్రయాణించేవారు అదనపు సమయం వెచ్చించడంతో పాటు అదనపు వ్యయం భరించాల్సి వస్తోందని విమానయాన సంస్థల వర్గాలు పేర్కొన్నాయి. ప్రయాణానికి అదనపు సమయం పట్టడం వల్ల ఇతర దేశాల్లో కనెక్టింగ్ విమానాలు అందుకోవడం కష్టం కావొచ్చు. ఇది కూడా ప్రయాణిలపై భారం పెంచనుంది. కాగా.. భారత విమానాలకు తమ గగనతలాన్ని పాక్ మూసివేయడం ఇదే మొదటిసారి కాదు. బాలాకోట్ వైమానిక దాడుల నేపథ్యంలో 2019 ఫిబ్రవరిలోనూ ఇలాంటి పరిస్థితి తలెత్తింది.

## భారీగా తగ్గిన బంగారం ధరలు...

అక్షయ తృతీయకు ముందు బంగారం ధరల్లో డౌన్ ట్రెండ్ కొనసాగుతోంది.. గత నెల రోజులుగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న బంగారం ధరలు కాస్త ఊరటను ఇచ్చాయి. లక్షను టచ్ చేసి దాటిపోయిన బంగారం ధర గత రెండు రోజులుగా తగ్గుముఖం పడుతుంది. నేడు మరింతగా తగ్గి పసిడి ప్రియులకి భారీ ఊరట కలిగించింది. సోమవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి.. అక్షయ తృతీయకు ముందు



బంగారం ధరల్లో డౌన్ ట్రెండ్ కొనసాగుతోంది.. గత నెల రోజులుగా ఉక్కిరి బిక్కిరి చేస్తున్న బంగారం ధరలు కాస్త ఊరటను ఇచ్చాయి. లక్షను టచ్ చేసి దాటిపోయిన బంగారం ధర గత రెండు రోజులుగా తగ్గుముఖం పడుతుంది. నేడు మరింతగా తగ్గి పసిడి ప్రియులకి భారీ ఊరట కలిగించింది. సోమవారం బంగారం ధరలు భారీగా తగ్గాయి.. ఆల్‌టైమ్ హై లక్ష నుంచి నుంచి దాదాపు రూ.3,500 వరకు బంగారం ధర తగ్గింది. తాజాగా..

పది గ్రాముల బంగారంపై రూ.700 మేర ధర తగ్గింది. దేశియంగా 22 గ్రాముల బంగారం ధర రూ.89,400 లు ఉండగా.. 24 క్యారెట్ల బంగారం ధర రూ.97530గా ఉంది. 22 క్యారెట్లపై రూ.620, 24 క్యారెట్లపై రూ.680 మేర ధర తగ్గింది. వెండి కిలోపై రూ.100 మేర తగ్గి రూ.1,01,800లుగా కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.89,400 లుగా ఉంది.24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.97వేల 530 రూపాయిలుగా ఉంది.మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.లక్షా 11 వేల 800 రూపాయిలుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.89,400 లుగా, 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.97వేల 530 రూపాయిలుగా ఉంది. కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.లక్షా 11 వేల 800 రూపాయిలుగా ఉంది.ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,550, 24 క్యారెట్ల ధర రూ.97680 లుగా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89400, 24 క్యారెట్ల ధర రూ.97530. చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.89400, 24 క్యారెట్ల ధర రూ.97530 లుగా ఉంది. ఢిల్లీలో సిల్వర్ కేజీ ధర రూ.101,800 లు ఉండగా.. ముంబైలో రూ.101,800, చెన్నైలో రూ.1,11,800లుగా ఉంది.

## మా ఆర్థిక వ్యవస్థ భేష్

### పెట్టుబడులతో రండి ఆర్‌బీఐ గవర్నర్

కొన్ని సమస్యలున్నా, భారత ఆర్థిక వ్యవస్థ భవిష్యత్‌కు ఢోకా లేదని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని భారత్‌లో పెట్టుబడులుపెట్టేందుకు ముందుకు రావాలని అమెరికా పారిశ్రామిక వర్గాలను కోరారు. సిఐఐ-భారత అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక ఏర్పాటు చేసిన సదస్సులో మాట్లాడుతూ అంతర్జాతీయ ఫైనాన్సియల్ మా ర్కెట్లలో ఆటుపోట్లు, అనిశ్చితి ఉన్నా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా భారత్ 6.5 శాతం వృద్ధిని నమోదు చేస్తుందన్నారు. ప్రధాన ఆర్థిక



వ్యవస్థల్లో మరే దేశ జీడీపీ ఈ స్థాయిలో పెరిగే అవకాశం లేదని చెప్పార్ను. స్థిరమైన ప్రభుత్వ విధానాలే ఇందుకు కారణమని చెప్పారు. దీర్ఘకాలిక లాభాలు, అవకాశాలు కోరుకునే పారిశ్రామికవేత్తలకు భారత్ చక్కటి మార్కెట్ అని స్పష్టం చేశారు. భాగస్వామి కూడా : విదేశీ పెట్టుబడులకు భారత్ గమ్య స్థానమేగాక, వారి ఐశ్వర్యంలోనూ భాగస్వామిగా ఉంటుందని మల్హోత్రా అన్నా రు. ఈ భాగస్వామ్యం భారత భవిష్యత్‌నే గాక ప్రపంచ భవిష్యత్‌నూ మార్చివేస్తుందన్నారు. 2010-19 మధ్యకాలంలో భారత జీడీపీ ఏటా సగటున 6.6 శాతం చొప్పున పెరిగితే గత నాలుగేళ్లలో ఏటా సగటున 8.2 శాతం వృద్ధిరేటు సా?ధించిన విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవిర్భవించబోతోందని చెప్పారు.


# వృద్ధ తల్లిదండ్రులకు అండగా ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్...

## కనికరం లేని కొడుకులకు కూతుర్లకు వారసులకి కౌన్సెలింగ్...
## నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులకు ఆపన్న హస్తం...





జగిత్యాల ఏప్రిల్ 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో కన్న కొడుకుల కూతుర్ల వారసుల నిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులకు మేమున్నామంటూ వారి తరపున పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని వృద్ధుల సంరక్షణ ట్రిబ్యునల్ అధికారులకు కేసులు పెడుతూ ఇతర అవసరమైన సేవలు అందిస్తూ తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా డివిజన్ మండల గ్రామాల ప్రతినిధులు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో సేవలు అందిస్తు ఆదర్శనీయంగా నిలుస్తున్నారు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహా రావు సూచనలతో జగిత్యాల జిల్లా కేంద్రంలో 2017 సంవత్సరంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు జిల్లా గౌరవాధ్యక్షులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ జీఆర్ దేశాయ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారిగా వెల్ముల ప్రకాష్ రావు కోరుట్ల డివిజన్ అధ్యక్షులుగా పబ్బా శివానందం మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులుగా వొజ్జెల బుచ్చిరెడ్డి జగిత్యాల డివిజన్ అధ్యక్షులుగా బి రాజేశ్వర్ తదితర జిల్లా డివిజన్స్ మండలాల గ్రామ శాఖల కార్యవర్గాలు జిల్లాలో నిరాదరణకు గురవుతున్న వయోధికులకు సేవలు అందిస్తున్నారు వీరి సేవలను జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు అప్పటి రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అప్పటి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అప్పటి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు స్పందించిన కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన ఒక శిథిలావస్థకు చేరిన గదిని సీనియర్ సిటీజన్స్ జిల్లా కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్ర కార్యకలాపాల నిమిత్తం కేటాయించారు అట్టి గదిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మంజూరు చేయించిన నిధులతో అసోసియేషన్ ప్రతినిధుల ఖర్చులతో మరమ్మతులు చేయించి సేవలు కొనసాగిస్తున్నారు వీరి సేవలని కలెక్టర్ యాస్మిన్ భాషా తరచుగా అభినందించారు కాగా కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో కన్న వారిని వదిలించుకుంటున్నారు పిల్లల కోసం కష్టపడిన తల్లిదండ్రులను మునలితనంలో నంపాదించిన ఆస్తిపాస్తులను లాక్కొని కన్నవారిని గెంటేసిన వారు కొందరైతే సాక లేమంటూ కొందరు మరి కొందరు పీడ వదిలించుకోవాలని ఇంటి నుంచి తరిమేస్తున్నారు మరి కొందరు వృద్ధాశ్రమాల్లో చేర్పిస్తున్నారు ఇంకొందరు దూరప్రాంతాల్లోకి తీసుకెళ్లి అక్కడే వదిలేసి కసాయి తనం చూపిస్తున్నారు ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ పిసి హన్మంత రెడ్డి కరుణ తదితరులు తల్లడిల్లుతున్న వృద్ధులకు వయోవృద్ధుల రక్షణ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ తామే వారి కష్టాల్ని వివరిస్తూ వయోవృద్ధుల సంరక్షణ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్ అయిన డివిజన్ ఆర్డీవో లకి కేసులు దాఖలు చేస్తున్నారు దీనితో సంబంధించిన ఆర్డీవో లు విచారణ జరిపి ఆ వృద్ధులకు ప్రతి నెలా పోషణ వైద్య ఖర్చుల కోసం డబ్బులు ఆ కొడుకులు కూతురులు చెల్లించేలా వారిని ఆదరించేలా తీర్పులిస్తున్నారు తీర్పులు పాటించని జిల్లాలో 6 గురికి 3 మాసాల జైలు శిక్షలు విధించారు కాగా అర్ధరాత్రి ఇంటి నుంచి గెంటివేసిన తల్లిదండ్రులకు ఆ రోజు హరి ఆశోక్ కుమార్ ఆశ్రయమిచ్చి మరుసటి రోజు తమ బృందం తో వెళ్లి ఆ కొడుకులకు కొడళ్లకి కౌన్సెలింగ్ ఇవ్వడంతో వారు స్పందించి సమ్మతి పత్రాలు రాసిచ్చి తిరిగి తమ ఇండ్లలో తల్లిదండ్రులను ఆదరిస్తున్నారు జిల్లా వ్యాప్తంగా హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంరక్షణ చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తు చైతన్యం కల్గిస్తున్నారు ఆదరించకపోతే జైలుకే.హరి ఆశోక్ కుమార్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్





జగిత్యాల జిల్లాలిమా అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా డివిజన్ మండల గ్రామ కేంద్రాల్లో నిరాదరణకు గురవుతున్న వయోధికులైన తల్లిదండ్రులకు ఆసరాగా ఉంటూ ఆ కనికరం లేని కొడుకులకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు వినని వారిపై ఆర్డీవో ల కార్యాలయాల్లో కేసులు దాఖలు చేస్తున్నారు జిల్లా డివిజన్ మండల కేంద్రాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం వృద్ధ తల్లిదండ్రులని ఆదరించక పోతే జైలు శిక్ష తప్పదువృద్ధ తల్లిదండ్రులకి అండగాలి...గౌరిశెట్టి విశ్వనాథం సీనియర్ సిటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగిత్యాల జిల్లానిరాదరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రులని వ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ సూచనలతో సాయం చేస్తున్నాం ఆర్డీవో కార్యాలయాల్లో వృద్ధుల తరపున మేము దాఖలు చేసిన కేసుల్లో వారి పక్షాన వాదనలు చేస్తూ వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం వృద్ధుల సంరక్షణ చట్టం పై అవగాహన కోసం కరపత్రాలు పోస్టర్లను జిల్లా డివిజన్ మండల గ్రామ కేంద్రాల్లో పంచుతున్నాం.

# ఎప్పటి నుంచి ప్లాన్ చేశార్రా..
# ఉగ్రదాడి కోసం 22 గంటలు నడిచారా



దేశం ఉలిక్కిపడేలా చేసిన పహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తుంది. ఏప్రిల్ 22న జరిగిన భయంకరమైన దాడిలో 26 మందికిపైగా బలిగొన్న ఉగ్రవాదులు, కోకెర్నాగ్ అడవుల నుంచి సుందరమైన బైసరన్ లోయకు వచ్చేందుకు ముందే పెద్ద ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20 నుంచి 22 గంటలు అడవుల్లో నడిచి, కొండల్లో ట్రెక్కింగ్ చేస్తూ వచ్చినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. దాడి సమయంలో ఉగ్రవాదులు రెండు మొబైల్ ఫోన్‌లను లాక్కున్నారని తెలిపారు. ఒకటి స్థానిక నివాసిది కాగా, మరొకటి పర్యాటకుడికి చెందినది. ఈ మారణహోమంలో నలుగురు దాడి చేసేవారు పాల్గొన్నారని వెల్లడించారు. వారిలో ముగ్గురు పాకిస్తాన్ ఉగ్రవాదులు కాగా, ఒక స్థానిక ఉగ్రవాది ఆదిల్ థోకర్ ఉన్నారు.

దాడి సమయంలో

2018లో ప్రారంభంలో తీవ్రవాదానికి గురైన తర్వాత హిజ్బుల్ ముజాహిదీన్‌లో చేరిన థోకర్, పలు పత్రాలను ఉపయోగించి పాకిస్తాన్‌కు వెళ్లాడు. అక్కడ అతను 2024లో కాశ్మీర్ లోయకు తిరిగి రావడానికి ముందు లష్కరే తోయిబాతో యుద్ధ శిక్షణ పొందాడు. తిరిగి వచ్చినప్పటి నుంచి థోకర్ పాకిస్తాన్ ఉగ్రవాదులకు లాజిస్టిక్‌లను అందించడం వంటి పనులను నిర్వహిస్తున్నాడు. దీంతో ఆ ప్రాంతంలో ప్రమాదకరమైన మార్గదర్శిగా మారిపోయాడు. దాడి సమయంలో ఉగ్రవాదులు %ూఖ-47, వీ%4 అస్సాల్ట్ రైఫిల్స్‌ను ఉపయోగించారని ఫోరెన్సిక్ విశ్లేషణ నిర్ధారించింది. స్వాధీనం చేసుకున్న కార్ట్రిడ్జ్‌లు కీలకమైన ఆధారాలను అందిస్తున్నాయి.

అన్ని దిశల్లోకి

సమీపంలోని దుకాణాల వెనుక నుంచి ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి, పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో నలుగురిని కాల్చి చంపే ముందు బాధితులను కల్మా పఠించమని ఆదేశించారని చెబుతున్నారు. ఆ క్రమంలో పర్యాటకులు తప్పించుకోవడానికి అన్ని దిశల్లోకి పరిగెత్తారు. కానీ అదే సమయంలో మిగిలిన ఇద్దరు ఉగ్రవాదులు జిప్‌లైన్ ప్రాంతం దగ్గర నుంచి వచ్చి కాల్పులు జరిపారు. ఇది రక్తపాతాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ ఘటనపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారికంగా దర్యాప్తు ప్రక్రియను ప్రారంభించింది.

**ఫోరెన్సిక్ మద్దతుతో**

ఉగ్రవాద నిరోధక సంస్థ బృందాలు బుధవారం నుంచి దాడి జరిగిన ప్రాంతంలో మోహరించి, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఆధారాల కోసం అన్వేషణను ముమ్మరం చేసింది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదుల కార్యకలాపాల విధానాన్ని అర్థం చేసుకోవడానికి లోయలోని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఫోరెన్సిక్ నిపుణుల మద్దతుతో %చీ×ూ% అధికారులు ఇటీవలి సంవత్సరాలలో కాశ్మీర్‌లో జరిగిన అత్యంత ఘోరమైన దాడులలో ఒకటైన ఉగ్రవాద కుట్రను బట్టబయలు చేయడానికి ఆధారాల కోసం మొత్తం బైసారన్ లోయను జల్లెడ పడుతున్నారు.

## ఎనీటైమ్.. ఎనీవేర్..: ఇండియన్ నేవీ

**న్యూఢిల్లీ:**



ఎనీటైమ్(ఎప్పుడైనా)..
ఎనీవేర్(ఎక్కడైనా)..
ఎనీహౌ(ఏమైనా సరే) సందేశం పంపింది ఇండియన్ నేవీ. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై కఠినమైన ఆంక్షలకు సిద్ధమైన భారత్.. ఆ మేరకు చర్యలను వేగవంతం చేసింది. అయితే పాకిస్తాన్ మాత్రం సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. భారత ఆర్మీని రెచ్చగొట్టే ప్రయత్నంలో భాగంగా ఎల్‌ఓసీ(నియంత్రణ రేఖ) వెంబడి పాకిస్తాన్ పదేపదే కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఈ దాడులను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతూ పాకిస్తాన్ దుశ్చర్యలపై ఓ కన్నేసి ఉంచింది. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ఇంకా ఏమైనా హద్దు మీరితే గట్టిగానే బదులివ్వడానికి భారత్ సిద్ధమైంది. దీనిలో భాగంగా భారత యుద్ధనౌకలు అరేబియా సముద్రంలో సైనిక విన్యాసాలను ఆరంభించాయి. ఏ క్షణంలోనైనా పాకిస్తాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న క్రమంలో నేవీ సిద్ధమైంది. లాంగ్ రేంజ్ కచ్చితమైన దాడులకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు నేవీ స్పష్టం చేసింది. దేశ ప్రయోజనాలను కాపాడటానికి తాము యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇండియన్ నేవీ.. పాకిస్తాన్ కు హెచ్చరికలు పంపింది. ఎనీటైమ్.. ఎనీవేర్.. ఎనీహౌ అంటూ నేవీ తన ' ఎక్స్' ద్వారా ఒక మెస్సేజ్ ను పంపింది. గత మంగళవారం(ఏప్రిల్ 22వ తేదీ) పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో టూరిస్టులు 26మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ సహకారంతోనే ఉగ్రదాడులు జరుగుతున్నాయని పసిగట్టిన భారత్.. అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ మెస్సేజ్ పంపింది. సింధూ జలాలను నిలిపివేతతో పాటు పాకిస్తాన్ జాతీయులు దేశం నుంచి విడిచి వెళ్లిపోవాలని ఆంక్షలు విధించింది.

## సీఎం సార్.. మీరు నిజంగా 'పాకిస్తాన్ రత్న'



**బెంగళూరు:** పాకిస్తాన్‌తో యుద్ధం చేయాల్సిన అవసరం ఇప్పుడు లేదని. భారత్ శాంతిప్రియ దేశం. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడానికి దేశ అంతర్గత భద్రత, ఇంటెలిజెన్స్ శాఖల వైఫల్యమే కారణమని సిద్ధరామయ్య ఆరోపించారు. వేలాది మంది పర్యాటకులు సంచరించే స్థలంలో వారికి తగిన భద్రతను కల్పించాల్సిందన్నారు. ఆ భద్రత లేనందునే ఈ ఘోరం జరిగిందన్నారు. భద్రత ఉందనుకొని ప్రజలు కశ్మీరుకు వెళ్లి మృత్యువాత పడ్డారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎలాంటి చర్యలు తీసుకున్నా పోయిన ప్రాణాలను వెనక్కు తెచ్చివ్వగలరా అని ప్రధాని మోదీని విమర్శించారు. సిద్ధరామయ్య.

**మీరు నిజంగా 'పాకిస్తాన్ రత్న'**

దీనిపై కర్ణాటక బీజేపీ తీవ్రంగా మండిపడింది. పాకిస్తాన్ లో , పాకిస్తాన్ బోర్డర్ లో సిద్ధరామయ్య పేరు మారుమ్రోగుతోంది. ' మీరు పాకిస్తాన్ రత్న' కర్ణాటక బీజేపీ ధ్వజమెత్తింది. మన దేశానికి తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గురించి ప్రస్తావించిన బీజేపీ చీఫ్ బీవై విజయేంద్రన్... పాకిస్తాన్ కు అనుకూలంగా సింధు జల ఒప్పందంపై సంతకం చేసినప్పుడు పాకిస్తాన్ చాలా సంతోషం ఉంది. కాబట్టే అప్పుడు రావల్పిండి వీధ/ల్లో నెహ్రూను ఓపెన్ జీప్ లో తీసుకెళ్లారు. పాకిస్తాన్ లో ఓపెన్ జీప్ లో తిప్పబడే భారత దేశ తదుపరి రాజకీయ నేత మీరు అవుతారా సిద్ధరామయ్య అవుతారా? అని ప్రశ్నించారు బీజేపీ చీఫ్

**ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా?**

ఒక సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా అంటూ కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప విమర్శించారు. ' మనదేశం అంతా ఒక్కటిగా ఉండాల్సిన సమయంలో ఈ తరహ మాటాలేమిటి.. అసలు వాస్తవ పరిస్థితులు ఏమిటో అర్థం చేసుకోవాలి. మీకు సీఎంగా ఇచ్చే ఫేర్ వెల్ పార్టీ కాదు ఇది. మీ వ్యాఖ్యలు కచ్చితంగా అభ్యంతరకరమే. మీరు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు యడ్యూరప్ప.

# ఆలయ దర్శనం కోసం వెళ్తుండగా ప్రమాదం..
# 11 మంది మృతి, ముగ్గురికి గాయాలు



మధ్యప్రదేశ్‌లోని మందసౌర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఎకో వ్యాన్.. బైక్‌ను ఢీకొట్టి అనుకోకుండా వెళ్లి బావిలో పడిపోయింది. అదే సమయంలో గమనించి వారిని కాపాడటానికి బావిలోకి దిగిన వ్యక్తి కూడా తిరిగి రాలేదు. ఇప్పటివరకు ఈ ఘటనలో 11 మంది మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. మాందసౌర్ జిల్లాలోని నారాయణగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో బైక్ రైడర్, కారు ప్రయాణీకులు సహా 11 మంది మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. కారులో ఉన్న వారందరూ రత్లాంకు చెందినవారని చెబుతున్నారు.

**సాయం కోసం వెళ్లి..**

సమాచారం అందుకున్న మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, డీఐజీ మనోజ్ కుమార్ సింగ్ కూడా ఘటనా స్థలానికి చేరుకుని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో మంద్‌సౌర్ జిల్లాలోని నారాయణ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బుధ తకర్వత్ క్రాసింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపుతప్పిన ఎకో వ్యాన్ మొదట బైక్‌ను ఢీకొట్టి, ఆపై తెరిచి ఉన్న బావిలో పడిపోయింది. అదే సమయంలో వారిని రక్షించడానికి బావిలోకి దిగిన దౌర్వాడి నివాసి మనోహర్ సింగ్ అనే యువకుడు కూడా గ్యాస్ లీకేజీతో ఊపిరాడక మరణించాడు. అబాఖేడి నివాసి బైక్ రైడర్ గోబర్ సింగ్ మృతి చెందినట్లు అక్కడికక్కడే నిర్ధారించారు. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి, అతన్ని రక్షించడానికి బావిలోకి దిగిన ఒక గ్రామస్తుడు కూడా ప్రాణాలు కోల్పోయారు.

**ఆలయ దర్శనం కోసం వెళ్లి..**

ఉజ్జయిని జిల్లాలోని ఉన్హెల్ నుంచి నీముచ్ జిల్లాలోని మానస ప్రాంతంలో ఉన్న అంతర్రీ మాత ఆలయాన్ని సందర్శించడానికి వెళ్తున్న వ్యాన్‌లో 11 మందికి పైగా ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన మూడేళ్ల బాలికతో సహా నలుగురిని సురక్షితంగా రక్షించి మాండ్‌సౌర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటన గురించి సమాచారం అందిన వెంటనే ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, కలెక్టర్ అదితి గార్గ్, ఎస్పీ అభిషేక్ ఆనంద్, అదనపు ఎస్పీ గౌతమ్ సోలంకి, ఎస్డీఓపీ నరేంద్ర సోలంకి ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి. డ్రైవర్ వ్యాన్ పై నియంత్రణ కోల్పోయిన క్రమంలోనే ఇలా జరిగిందని అధికారులు చెబుతున్నారు.

# చక్కని ఆరోగ్యం

## కోపంతోపాటు ఇలా అనిపిస్తుందా..?



దేశంలో ప్రతి సంవత్సరం 50 వేలకు పైగా ప్రజలు బ్రెయిన్ ట్యూమర్ బాధితులుగా మారుతున్నారు. వీరిలో 20 శాతం మంది పిల్లలు. మెదడు కణితి ఏర్పడినప్పుడు మొదట్లో కొన్ని లక్షణాలు బయటపడతాయి. ఆ లక్షణాలను గుర్తించి వెంటనే చికిత్స చేయాలి. చికిత్సలో ఆలస్యం నయమయ్యే అవకాశాలను తగ్గిస్తుంది. బ్రెయిన్ ట్యూమర్ అనేది ఒక తీవ్రమైన వ్యాధి. కొన్నిసార్లు ఇది కేవలం ఒక సాధారణ గడ్డ.. కొన్నిసార్లు మెదడులో క్యాన్సర్ కణితిగా కూడా ఏర్పడుతుంది.. మెదడు కణితులు తరచుగా ఆలస్యంగా గుర్తించబడతాయి. అప్పటికే ఈ వ్యాధి నయం కానిదిగా మారుతుంది. మెదడు కణితి ఏర్పడినప్పుడు మొదట్లో కొన్ని లక్షణాలు బయటపడతాయి. అయితే, ఈ లక్షణాలు చాలా తేలికపాటివి.. అందుకే రోగి వాటిని విస్మరిస్తాడు. బ్రెయిన్ ట్యూమర్ ప్రారంభ లక్షణాలు ఏమిటి.. దానిని ఎలా గుర్తించాలి? భారతదేశంలో ప్రతి సంవత్సరం 50 వేలకు పైగా ప్రజలు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నారు.

వీరిలో 20 శాతం మంది పిల్లలు. మెదడు కణితికి ప్రధాన కారణాలు పర్యావరణ మార్పులు, రసాయనాలు, విష పదార్థాలకు గురికావడం, జన్యుపరమైన కారణాలు. మెదడు కణితి ప్రారంభంలోనే కొన్ని లక్షణాలు బయటపడతాయి. వీటిని ముందుగానే గుర్తిస్తే.. చికిత్స పొందడం ద్వారా దీని నుండి ఉపశమనం పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కానీ మెదడు కణితి వ్యాపిస్తే, చికిత్స కూడా కష్టమవుతుంది. కొన్నిసార్లు, దీనికి చికిత్స కూడా ఉండదు. మెదడు కణితి ఉన్న వారి దృష్టి అస్పష్టంగా మారుతుంది. జ్ఞాపకశక్తిపై ప్రభావం, ఆకస్మికంగా స్పృహ కోల్పోవడం.. మాట్లాడటంలో ఇబ్బంది పడటం. పదాలను ఉచ్చరించడంలో ఇబ్బంది పడటం.. పదాలను గుర్తుంచుకోవడంలో ఇబ్బంది పడటం. బలహీనంగా అనిపించడం.. నడవడానికి, ఏదో పని చేయడానికి ఇబ్బందిగా అనిపించడం..లాంటివి కనిపిస్తాయి.. ఇంకా వ్యక్తిత్వంలో మార్పు.. ఇందులో మానసిక స్థితిలో మార్పులు, కోపం ఉండవచ్చు. దీనితో పాటు, చెవుల్లో నిరంతరం రింగింగ్ శబ్దం కూడా మెదడు కణితి లక్షణం కావచ్చు. మీరు ఈ లక్షణాలలో దేనినైనా ఎదుర్కొంటుంటే, వైద్యుడిని సంప్రదించడంలో ఆలస్యం చేయవద్దు. ప్రారంభ రోగ నిర్ధారణ తర్వాత చికిత్స ప్రారంభించినట్లయితే మెదడు కణితి నుండి కోలుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మెదడు కణితి వ్యాపించడం- దాని పరిమాణం పెరిగితే.. నయం అయ్యే అవకాశాలు తగ్గుతాయి. అందువల్ల, ప్రారంభ లక్షణాలు కనిపించిన వెంటనే వాటిపై శ్రద్ధ చూపడం చాలా ముఖ్యం..

## వేసవిలో శీతల పానీయాలకు బదులుగా..

వేసవిలో డీహైడ్రేషన్ కారణంగా.. అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలు వస్తాయి. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారంలో కొన్ని పానీయాలను చేర్చుకోవాలి. వీటిని రోజూ తాగడం వలన శరీరానికి చల్లదనంతో పాటు తగిన శక్తిని అందించడంలో సహాయపడతాయి. అలాగే ఈ పానీయాలు తాగడం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉండాలి. వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండటానికి.. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో శరీరంలో నీరు లేకపోవడం అంటే డీహైడ్రేషన్ అనేది సర్వసాధారణం. ఈ సమయంలో ఎవరికైనా వేడిగా అనిపించినప్పుడల్లా.. ప్రతి ఒక్కరి మనసులోకి వచ్చే మొదటి ఆలోచన చల్లని పానీయం తాగడమే. వేసవిలో కూల్ డ్రింక్స్ వంటివి తాగడం వల్ల శరీరం కొంత సేపు చల్లగా ఉంటుంది. రుచికరంగా ఉంటుంది. అయితే ఇవి ఆరోగ్యానికి హానికరం. అందువల్ల వేసవిలో శీతల పానీయాలకు బదులుగా మీరు కొన్ని ఆరోగ్యకరమైన పానీయాలను తాగాలి. ఇలా ఆరోగ్యానికి మేలు చేసే కొన్ని పానీయాలను తాగడం వలన శరీరం చల్లగా, హైడ్రేటెడ్ గా మారడమే కాదు.. తక్షణ శక్తి వచ్చినట్లు అనిపిస్తుంది.

నిమ్మకాయ నీరు: వేసవి కాలంలో నిమ్మ రసం తాగడం వల్ల శరీరంలోని విషాన్ని తొలగిస్తుంది. శరీరాన్ని తాజాగా ఉంచుతుంది. నిమ్మకాయలో ఉండే విటమిన్ సి మీ చర్మాన్ని మెరిసేలా చేయడమే కాదు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. అంతే కాదు జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా నిమ్మరసం సహాయపడుతుంది. కొబ్బరి నీళ్లు: వేసవి కాలంలో రోజూ కొబ్బరి నీళ్లు తాగవచ్చు. కొబ్బరి నీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్లు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మీ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా.. చల్లగా ఉంచుతాయి. అంతే కాదు కొబ్బరి నీరు చర్మానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మామిడి పన్నా: వేసవి కాలంలో చాలా మంది మామిడి పండ్లు తినడానికి ఇష్టపడతారు. మీరు పచ్చి మామిడికాయ పన్నా కూడా తయారు చేసుకోవచ్చు. ఇది తీపిగా, పుల్లగా, రుచిగా ఉంటుంది. అంతే కాదు మామిడి పన్నా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మజ్జిగ: వేసవిలో అజీర్ణం, ఆమ్లత్వం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలు రావడం సర్వసాధారణం. మీకు జీర్ణ సమస్యలు కూడా ఉంటే తినే ఆహారంలో మజ్జిగను చేర్చుకోవచ్చు. ఇది ప్రోబయోటిక్, కనుక ఇది పేగు ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు ఇది శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి కూడా పనిచేస్తుంది.వెలగ పండు జ్యూస్: వేసవి కాలంలో వెలగ పండు (చెక్క ఆపిల్) రసం ఒక వరం లాంటిది. వేసవి కాలంలో తినే ఆహారంలోవెలగ పండు రసాన్ని చేర్చుకోవాలి. ఇది మీ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.



## జున్ను తింటున్నారా..?

### ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అసలు వదిలిపెట్టరు.!



జున్ను తినటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాత్రం చాలా తక్కువ మందికే తెలిసి ఉంటుంది. వాస్తవానికి పాల కంటే జున్నులోనే అధిక మోతాదులో పోషక విలువలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జున్ను తినటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరని చెబుతున్నారు.

జున్ను పాలు గ్రామీణ నేపథ్యం ఉన్నవారికి ఈ పాల గురించి ఎక్కువగా తెలిసి ఉంటుంది. ఆవు లేదా గేదె ప్రసవించినప్పుడు తొలి మూడు, నాలుగు రోజు వచ్చే పాలను జున్ను పాలు అంటారు. వీటితో తయారు చేసేదే జున్ను. కానీ, ఈ జున్ను తినటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాత్రం చాలా తక్కువ మందికే తెలిసి ఉంటుంది. వాస్తవానికి పాల కంటే జున్నులోనే అధిక మోతాదులో పోషక విలువలు ఉంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జున్ను తినటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరని చెబుతున్నారు. జున్ను పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. జున్నులోని ప్రోటీన్ కండరాల నిర్మాణానికి, నిర్వహణకు ఎంతో సహాయ పడుతుంది. జున్నులోని ప్రోటీన్స్ శరీరానికి కావలసిన ఎనర్జీని అందిస్తాయి, జున్ను తింటే జ్ఞాపకశక్తి కూడా బాగా పెరుగుతుంది. జున్నులో క్యాల్షియం ఎక్కువగా ఉంటుంది. దీనితో ఎముకలు, దంతాల బలానికి దోహదపడుతుంది. కాల్షియం ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

జున్నులో సమృద్ధిగా లభించే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును, మెరుగుపరికి మలబద్ధకం, అజీర్తి సమస్యలను తొలగిస్తుంది. జున్నులో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు, ఖనిజాలు అధికం. జున్నులోని ప్రోటీన్ కండరాల నిర్మాణానికి , నిర్వహణకు అవసరం. కాల్షియం ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జున్నులో విటమిన్లు A, B12, K ఉంటాయి. ఖనిజాలలో పొటాషియం, మెగ్నీషియం , జింక్ కలిగి ఉంటాయి. తరచూ జున్ను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జున్నులో కొంత కొవ్వు, క్యాలరీలు ఉంటాయి.

## మొక్కే కదా అని లైట్ తీసుకుంటున్నారా..?

మధుమేహులకీ, బీపీ రోగులకీ మందుగా పనిచేస్తుందనీ, శ్వాసకోశ, మూత్రాశయ, జీర్ణ సంబంధ సమస్యల్నీ ఇన్ఫెక్షన్లు, పుండ్లు వంటి వ్యాధుల్నీ నివారిస్తుందనీ ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెన్నో రణపాల ఆకుల్లో గుర్తించారు. ఇందులోని ఫ్లేవనాయిడ్లూ గ్లైకోసైడ్లూ స్టెరాయిడ్లూ కర్బన ఆమ్లాలకు క్యాన్సర్‌ను నిరోధించే శక్తి ఉందట. మన చుట్టు ఉన్న ప్రకృతిలో లభించే ప్రతి మొక్క, చెట్టు ఏదో ఒక రకంగా ఔషధ మూలికగా పని చేస్తుంది. కొన్ని మూలికలు ఆకుల రూపంలో కూడా ఉంటాయి. ఎన్నో ఏళ్లుగా మన ఆయుర్వేదంలో ఇలాంటి మొక్కలు, ఆకులను ఔషధంగా వినియోగిస్తున్నారు. చాలా మంది ఇంట్లోనే ఆయుర్వేద మూలికలు కలిగిన మొక్కలను పెంచుకుంటున్నారు. ప్రస్తుతం పెంచుకుంటున్న వాటిలో రణపాల మొక్క ఒకటి. దీనిని వినియోగించడం వల్ల శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. రణపాల ఆకు తింటే 150కి పైగా రోగాలను నయం అవుతాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జీర్ణాశయంలో అల్సర్లు తగ్గుతాయి. అజీర్ణం, మలబద్ధకం సమస్యలను నివారిస్తుంది. రణపాల ఆకులు కిడ్నీల సమస్యలను నివారిస్తుంది. బ్లాడర్ లో ఉండే స్టోన్లు కరిగిపోతాయి. డయాలసిస్ రోగులకు మేలు చేస్తుంది. మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. రణపాల మొక్కలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, అనాఫిలాక్టిక్ లక్షణాలు అధికం. ఇందులోని



ఫ్లేవనాయిడ్లూ గ్లైకోసైడ్లూ స్టెరాయిడ్లూ కర్బన ఆమ్లాలకు క్యాన్సర్‌ను నిరోధించే శక్తి ఉందట. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెన్నో రణపాల ఆకుల్లో గుర్తించారు. మధుమేహులకీ, బీపీ రోగులకీ మందుగా పనిచేస్తుందనీ, శ్వాసకోశ, మూత్రాశయ, జీర్ణ సంబంధ సమస్యల్నీ ఇన్ఫెక్షన్లు, పుండ్లు వంటి వ్యాధుల్నీ నివారిస్తుందనీ ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెన్నో రణపాల ఆకుల్లో గుర్తించారు. మధుమేహులకీ బీపీ రోగులకీ మందుగా పనిచేస్తుందనీ, శ్వాసకోశ, మూత్రాశయ, జీర్ణ సంబంధ సమస్యల్నీ ఇన్ఫెక్షన్లు, పుండ్లు వంటి వ్యాధుల్నీ నివారిస్తుందనీ ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కామెర్లు ఉన్నవారు ఉదయం, సాయంత్రం ఈ ఆకుల రసాన్ని 30 ఎంఎల్ తీసుకుంటే వ్యాధి నయం అవుతుంది. రణపాల ఆకులను తినడం వల్ల హైబీపీ తగ్గుతుంది.

మూత్రంలో రక్తం, చీము వంటి సమస్యలను నివారిస్తుంది. రణపాలలో జలుబు, దగ్గు, విరేచనాలను నయం చేసే గుణాలు ఉన్నాయి. రణపాల ఆకులను పేస్ట్ లా చేసి నుదుటిపై పట్టీలా వేస్తే తలనొప్పి తగ్గుతుంది.

## బ్లాక్ బెర్రీస్ తింటే ఏమవుతుందో తెలుసా..?

స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్ప్ బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. స్ట్రా బెర్రీలలో ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది. బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ అన్నింటిలో సెల్ డ్యామేజ్‌ని తగ్గించే యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుంది. మనం రోజు తీసుకునే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకున్నట్లయితే ఆరోగ్యానికి కాపాడుకోవచ్చు అంటున్నారు వైద్య నిపుణులు. మన రోజు వారి డైట్‌లో కొన్ని రకాల పండ్లను చేర్చుకుంటే చాలా వరకు అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటారని చెబుతున్నారు. ముఖ్యంగా బెర్రీస్ వంటి పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బెలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, రాస్ప్ బెర్రీ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. స్ట్రా బెర్రీలలో ఫోలిక్ యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది. బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ అన్నింటిలో సెల్ డ్యామేజ్‌ని తగ్గించే యాంటీ ఇన్ఫ్లమేటరీ పదార్థాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్ సి, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండి ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తుంది.



బ్లాక్ బెర్రీస్ క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చాలా బెనిఫిట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ బెర్రీస్ లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అధికంగా ఉండటం వల్ల ఒత్తిడిని తట్టుకునే శక్తి ఉంటుంది. వీటిని ప్రతిరోజూ తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బ్లాక్ బెర్రీస్ తింటే చర్మ సంరక్షణకు తోడ్పడుతుంది. బెయిన్ హెల్త్ ని ఇంప్రూవ్ చేయడంతోపాటు బోన్ హెల్త్ ను ఇంప్రూవ్ చేస్తుంది. ముఖ్యంగా బ్లాక్ బెర్రీలో వైద్య పరంగా ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటిలో విటమిన్ సి అధికం. ఆరోగ్యానికి చాలా మంచిది. ఎముకల ఆరోగ్యానికి, చర్మ సౌదర్యానికి సహాయపడుతుంది. బ్లాక్ బెర్రీలో తక్కువ కార్బోహైడ్రేట్స్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్నాయి. ఈ పండ్లు డయాబెటీస్ వ్యాధి గ్రస్తులకు అద్భుతంగా పనిచేస్తాయి. బ్లాక్ బెర్రీస్‌లో ఫైబర్ తగిన మోతాదులో ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఒత్తిడి తగ్గించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బ్లాక్ బెర్రీస్‌ను తరచూ తీసుకోవడం వల్ల మతిమరుపు సమస్యను తగ్గిస్తుంది.

## అన్నం తిన్న వెంటనే టీ తాగుతున్నారా.?



రోజు ఉదయాన్నే టీ తాగడం వల్ల మెదడుకు చురుకుదనాన్ని అందించేందుకు సహాయపడుతుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. అలాంటి టీ ఒక భారతీయులే కాకుండా ఇరాన్ తో పాటు అమెరికా ఇతర దేశాల ప్రజలు కూడా తాగుతున్నారు. అయితే, చాలామందికి భోజనం చేసిన తర్వాత కూడా టీ తాగే అలవాటు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఎంత వరకు మంచిది..? మనలో చాలా మందికి టీ అలవాటు ఉంటుంది. ఉదయం లేచింది మొదలు.. రాత్రి పడుకునే వరకు ఏ సమయంలోనైనా సరే టీ తాగేందుకు ఇష్టపడుతుంటారు చాలా మంది. ఆఫీసుల్లో ఉద్యోగాలు చేసేవారి నుంచి కాలేజీల్లో పిల్లల వరకు ప్రతి ఒక్కరూ కనీసం రోజుకు రెండు మూడు సార్లైన టీ తాగుతుంటారు. టీ తాగడం వల్ల శరీరం అంత ఒక్కసారిగా యాక్టివేట్ అయిన ఫీల్ కలుగుతుంది. అంతేకాకుండా ఇది నీరసాన్ని కూడా పోగొట్టి అలసటను తగ్గిస్తుంది. రోజు ఉదయాన్నే టీ తాగడం వల్ల మెదడుకు చురుకుదనాన్ని అందించేందుకు సహాయపడుతుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. అలాంటి టీ ఒక భారతీయులే కాకుండా ఇరాన్ తో పాటు అమెరికా ఇతర దేశాల ప్రజలు కూడా తాగుతున్నారు. అయితే, చాలామందికి భోజనం చేసిన తర్వాత కూడా టీ తాగే అలవాటు ఉంటుంది. ఇది ఆరోగ్యానికి ఎంత వరకు మంచిది..? భోజనం చేసిన తర్వాత టీ తాగడం కొంతవరకు మంచిది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అన్నం తిన్న వెంటనే టీ తాగితే జీర్ణవ్యవస్థకు, పోషక పదార్థాల శోషణకు ఆటంకం కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. టీలో ఉండే కొన్ని గుణాలు జీర్ణ క్రియపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా అన్నం తిన్న వెంటనే టీ తాగడం వల్ల జీర్ణ సమస్యలు తీవ్రతరం అవుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. టీలో ఉండే టానిన్లు, కెఫీన్ వంటి రసాయనాలు జీర్ణ ప్రక్రియను మందగింపజేస్తాయి. డయాబెటిస్ ఉన్నవారు తిన్న తర్వాత వెంటనే టీ తాగడం మానుకోండి. లేకపోతే రక్తంలో చక్కెర పరిమాణాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. భోజనం చేసిన వెంటనే టీ తాగితే.. అందులో ఉండే కెఫిన్ మెదడుపై ఒత్తిడి చూపే అవకాశాలు ఉన్నాయి.

దీనివల్ల కొన్ని సమస్యలు రావచ్చు. కడుపులో ఆమ్లత పెరిగిఎసిడిటీ, కడుపు నొప్పి వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఇప్పటికే యాసిడిటీ, పొట్ట నొప్పి, జీర్ణక్రియ సమస్యలు ఉంటే అన్నం తిన్న తర్వాత టీ తాగడం మానుకోవడం చాలా మంచిది. టీలో ఉండే ఫాస్ఫారిక్ యాసిడ్ ఎముకల ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. కెఫీన్ రక్తపోటును పెంచుతుంది. భోజనం తర్వాత టీ తాగితే నిద్రకు ఆటంకం కలిగిస్తుంది.

# సినిమా

## హిట్ డైరెక్టర్‌తో నాగార్జున కొత్త సినిమా



'నా సామిరంగ' సినిమా తర్వాత నాగార్జున హీరోగా నటించనున్న చిత్రంపై ఇప్పటివరకూ ఎలాంటి స్పష్టత లేదు. గత ఏడాది సంక్రాంతికి (జనవరి 14) విడుదలైన 'నా సామిరంగ' చిత్రం హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం నాగార్జున హీరోగా ఏ సినిమానూ సెట్స్‌లో లేదు కానీ, రజనీకాంత్ 'కూలీ' చిత్రంతో పాటు ధనుష్‌తో కలిసి 'కుబేర' సినిమాలో నటిస్తున్నారు. కాగా సోలో హీరోగా చేసేందుకు పలువురు దర్శకులు చెప్పిన కథలు విన్నప్పటికీ అధికారికంగా ఎవరికీ పచ్చజెండా ఊపలేదు ఆయన. ఇదిలా ఉంటే... 'హిట్, హిట్ 2, సైంధవ్' తదితర చిత్రాల ఫేమ్ శైలేష్ కొలను దర్శకత్వంలో నాగార్జున ఓ సినిమా చేయనున్నారనే టాక్ తాజాగా తెరపైకి వచ్చింది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ చిత్రం రూపొందనుందని భోగట్టా. గతంలో నాగార్జునకి వినిపించిన ఓ కథకి మరిన్ని మార్పులూ చేర్పులూ చేసి, తాజాగా ఫైనల్ స్క్రిప్ట్‌ని వినిపించారట శైలేష్. ఈ కథ నాగార్జునకి నచ్చడంతో ఓకే చెప్పారట. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఓ హత్య ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుందని టాక్. నాగార్జున పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండేలా శైలేష్ స్క్రిప్ట్ సిద్ధం చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరి... నాగార్జున సోలో హీరోగా తెరకెక్కనున్న చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తారా? అనేది తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాలి. ఇక నాని హీరోగా శైలేష్ కొలను దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' మే 1న విడుదల కానుంది.

## ఈడీ అధికారులకు నటుడు మహేశ్ బాబు లేఖ



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు డుమ్మాకొట్టిన విషయం తెలిసిందే. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సాయి సూర్య డెవలపర్స్ అనే కంపెనీకి మహేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించినందుకు గాను ఈ నెల 22న మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేసింది. నోటీసుల ప్రకారం, మహేశ్ బాబు ఈరోజు ఉదయం 10:30 గంటలకు బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి విచారణకు హాజరు కావాల్సి ఉంది. అయితే, నిర్ణీత సమయం ముగిసినప్పటికీ ఆయన విచారణకు హాజరుకాలేదు. ఇదిలావుంటే తాజాగా మహేశ్ బాబు ఈడీ విచారణకు హాజరుకాకపోయినందుకు లేఖ రాశాడు. ఈ లేఖలో ప్రస్తుతం తాను సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండి విచారణకు హాజరుకాలేకపోయానని మహేశ్ వెల్లడించాడు. రేపు కూడా షూటింగ్ బిజీలో ఉండడంతో విచారణకు మరో తేదీని ఇవ్వాలని మహేశ్ లేఖలో కోరాడు. సురానా గ్రూప్, సాయి సూర్య డెవలపర్స్ కంపెనీల ప్రమోషన్ కోసం మహేశ్ బాబు చెక్కుల రూపంలో రూ. 3.4 కోట్లు, నగదు రూపంలో రూ. 2.5 కోట్లు కలిపి మొత్తం రూ. 5.90 కోట్ల పారితోషికం తీసుకున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. మనీ లాండరింగ్‌కు పాల్పడిన ఈ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టేలా ప్రజలను ప్రభావితం చేశారని, ప్రమోషన్ల పేరుతో భారీగా డబ్బులు తీసుకున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ నెల 22న మహేశ్ బాబుకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

## శ్రీలీలకు బాలీవుడ్‌లో మరో బంపర్ ఆఫర్!

టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్ శ్రీలీల బాలీవుడ్‌లోనూ తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. పుష్ప 2లోని కిస్సిక్ పాటకు దేశవ్యాప్తంగా వచ్చిన క్రేజ్‌తో ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే కార్తీక్ ఆర్యన్‌తో కలిసి ఓ చిత్రంలో నటిస్తున్న శ్రీలీలకు తాజాగా మరో భారీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది. 'డ్రీమ్ గర్ల్' ఫేమ్ రాజ్ శాండిల్య దర్శకత్వంలో సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా ఓ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం శ్రీలీల, అనన్య పాండేలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే, ప్రధాన హీరోయిన్‌గా శ్రీలీలకే అవకాశం దక్కే సూచనలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాజ్ శాండిల్య కామెడీ చిత్రాలకు పేరుగాంచిన దర్శకుడు కావడంతో, ఈ చిత్రం కూడా అదే తరహాలో ఉండనుందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండనున్నారని టాక్. శ్రీలీల ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా కనిపిస్తోంది. కార్తీక్ ఆర్యన్‌తో కలిసి చేస్తున్న సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం విడుదల కాకముందే మరో స్టార్ హీరోతో నటించే అవకాశం దక్కించుకోవడం విశేషం. ఇక టాలీవుడ్‌లోనూ శ్రీలీల బిజీగానే ఉంది. ప్రస్తుతం మాస్ మహారాజ రవితేజతో కలిసి 'మాస్ జాతర' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని క్రియేట్ చేశాయి. దీంతో పాటు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పాటు మరికొన్ని తెలుగు ప్రాజెక్టులు కూడా శ్రీలీల చేతిలో ఉన్నాయి. శ్రీలీల దూకుడు చూస్తుంటే, రష్మిక మందన్నలాగే ఆమె కూడా బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఎదుగుతుందో లేదో వేచి చూడాలి.




## మోహన్‌లాల్ కాదు... ఉపేంద్ర?



రామ్ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రంలో ఉపేంద్ర ఓ లీడ్ రోల్ చేయనున్నారా? అంటే అవుననే సమాధానమే ఫిల్మ్‌నగర్ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. రామ్ హీరోగా 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేమ్ పి. మహేశ్‌బాబు దర్శకత్వంలో 'ఆంధ్రా కింగ్ తాలూకా' (ప్రచారంలో ఉన్న టైటిల్) అనే చిత్రం రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ పీరియాడికల్ ఫిల్మ్‌లో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో సాగర్ పాత్రలో రామ్, మహాలక్ష్మి పాత్రలో భాగ్య శ్రీ బోర్సే కనిపిస్తారు. కాగా.. ఈ సినిమాలోని ఓ కీలక పాత్ర కోసం మేకర్స్ మలయాళ స్టార్ హీరో మోహన్‌లాల్‌ను అనుకున్నారట. కానీ కొన్ని కారణాల వల్ల కుదరకపోవడంతో, కన్నడ స్టార్ ఉపేంద్రను సంప్రదించారట. ఈ పాత్ర చేసేందుకు ఉపేంద్ర సుముఖంగా ఉన్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో ఉపేంద్ర చేయనున్నది సినిమా హీరో క్యారెక్టర్ అని సమాచారం. మరి... రామ్ సినిమాలో సినిమా హీరోగా ఉపేంద్ర నటిస్తారా? లెట్స్ వెయిట్ అండ్ సీ. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మే 15న రామ్ బర్త్ డేకి 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమా గురించిన అప్‌డేట్ రావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## ఏపీలో నాని 'హిట్-3' టికెట్ ధరల పెంపు.?



నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా టికెట్ ధరలను పెంచినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి. తెలంగాణలో టికెట్ ధరలకు అవకాశం లేకపోగా.. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సినిమా టికెట్ రేట్లు పెంపునకు ప్రభుత్వం కూడా అనుమతినిచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ మూవీ టికెట్లను రూ.50 నుంచి రూ.75 వరకు పెంచుకునేందుకు ఏపీ ప్రభుత్వం అనుమతి ఇవ్వనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. కాగా దీనిపై చిత్రబృందంతో పాటు ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

# ఎప్పటి నుంచి ప్లాన్ చేశార్రా.. ఉగ్రదాడి కోసం 22 గంటలు నడిచారా



దేశం ఉలిక్కిపడేలా చేసిన పహల్గామ్ ఉగ్రవాద దాడి గురించి రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తుంది. ఏప్రిల్ 22న జరిగిన భయంకరమైన దాడిలో 26 మందికిపైగా బలిగొన్న ఉగ్రవాదులు, కోకెర్నాగ్ అడవుల నుంచి సుందరమైన బైసరన్ లోయకు వచ్చేందుకు ముందే పెద్ద ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో దాదాపు 20 నుంచి 22 గంటలు అడవుల్లో నడిచి, కొండల్లో ట్రెక్కింగ్ చేస్తూ వచ్చినట్లు ఆయా వర్గాలు తెలిపాయి. దాడి సమయంలో ఉగ్రవాదులు రెండు మొబైల్ ఫోన్‌లను లాక్కున్నారని తెలిపారు. ఒకటి స్థానిక నివాసిది కాగా, మరొకటి పర్యాటకుడికి చెందినది. ఈ మారణహోమంలో నలుగురు దాడి చేసేవారు పాల్గొన్నారని వెల్లడించారు. వారిలో ముగ్గురు పాకిస్తాన్ ఉగ్రవాదులు కాగా, ఒక స్థానిక ఉగ్రవాది ఆదిల్ థోకర్ ఉన్నారు.

**దాడి సమయంలో**

2018లో ప్రారంభంలో తీవ్రవాదానికి గురైన తర్వాత హిజ్బుల్ ముజాహిదీన్‌లో చేరిన థోకర్, పలు పత్రాలను ఉపయోగించి పాకిస్తాన్‌కు వెళ్లాడు. అక్కడ అతను 2024లో కాశ్మీర్ లోయకు తిరిగి రావడానికి ముందు లష్కరే తోయిబాతో యుద్ధ శిక్షణ పొందాడు. తిరిగి వచ్చినప్పటి నుంచి థోకర్ పాకిస్తాన్ ఉగ్రవాదులకు లాజిస్టిక్‌లను అందించడం వంటి పనులను నిర్వహిస్తున్నాడు. దీంతో ఆ ప్రాంతంలో ప్రమాదకరమైన మార్గదర్శిగా మారిపోయాడు. దాడి సమయంలో ఉగ్రవాదులు %ూఖ-47, వీ%4 అస్సాల్ట్ రైఫిల్స్‌ను ఉపయోగించారని ఫోరెన్సిక్ విశ్లేషణ నిర్ధారించింది. స్వాధీనం చేసుకున్న కార్ట్రిడ్జ్‌లు కీలకమైన ఆధారాలను అందిస్తున్నాయి.

**అన్ని దిశల్లోకి**

సమీపంలోని దుకాణాల వెనుక నుంచి ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి, పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో నలుగురిని కాల్చి చంపే ముందు బాధితులను కల్మా పఠించమని ఆదేశించారని చెబుతున్నారు. ఆ క్రమంలో పర్యాటకులు తప్పించుకోవడానికి అన్ని దిశల్లోకి పరిగెత్తారు. కానీ అదే సమయంలో మిగిలిన ఇద్దరు ఉగ్రవాదులు జిప్‌లైన్ ప్రాంతం దగ్గర నుంచి వచ్చి కాల్పులు జరిపారు. ఇది రక్తపాతాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ ఘటనపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ అధికారికంగా దర్యాప్తు ప్రక్రియను ప్రారంభించింది.

**ఫోరెన్సిక్ మద్దతుతో**

ఉగ్రవాద నిరోధక సంస్థ బృందాలు బుధవారం నుంచి దాడి జరిగిన ప్రాంతంలో మోహరించి, సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఆధారాల కోసం అన్వేషణను ముమ్మరం చేసింది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదుల కార్యకలాపాల విధానాన్ని అర్థం చేసుకోవడానికి లోయలోని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఫోరెన్సిక్ నిపుణుల మద్దతుతో %చీ×ూ% అధికారులు ఇటీవలి సంవత్సరాలలో కాశ్మీర్‌లో జరిగిన అత్యంత ఘోరమైన దాడులలో ఒకటైన ఉగ్రవాద కుట్రను బట్టబయలు చేయడానికి ఆధారాల కోసం మొత్తం బైసారన్ లోయను జల్లెడ పడుతున్నారు.

# ఆలయ దర్శనం కోసం వెళ్తుండగా ప్రమాదం.. 11 మంది మృతి, ముగ్గురికి గాయాలు



మధ్యప్రదేశ్‌లోని మందసౌర్‌లో ఘోర ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న ఎకో వ్యాన్.. బైక్‌ను ఢీకొట్టి అనుకోకుండా వెళ్లి బావిలో పడిపోయింది. అదే సమయంలో గమనించి వారిని కాపాడటానికి బావిలోకి దిగిన వ్యక్తి కూడా తిరిగి రాలేదు. ఇప్పటివరకు ఈ ఘటనలో 11 మంది మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. మాందసౌర్ జిల్లాలోని నారాయణగఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో బైక్ రైడర్, కారు ప్రయాణీకులు సహా 11 మంది మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. కారులో ఉన్న వారందరూ రత్లాంకు చెందినవారని చెబుతున్నారు.

**సాయం కోసం వెళ్లి..**

సమాచారం అందుకున్న మధ్యప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, డీఐజీ మనోజ్ కుమార్ సింగ్ కూడా ఘటనా స్థలానికి చేరుకుని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో మంద్‌సౌర్ జిల్లాలోని నారాయణ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని బుధ తకర్వత్ క్రాసింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపుతప్పిన ఎకో వ్యాన్ మొదట బైక్‌ను ఢీకొట్టి, ఆపై తెరిచి ఉన్న బావిలో పడిపోయింది. అదే సమయంలో వారిని రక్షించడానికి బావిలోకి దిగిన దౌర్వాడి నివాసి మనోహర్ సింగ్ అనే యువకుడు కూడా గ్యాస్ లీకేజీతో ఊపిరాడక మరణించాడు. అబాఖేడి నివాసి బైక్ రైడర్ గోబర్ సింగ్ మృతి చెందినట్లు అక్కడికక్కడే నిర్ధారించారు. వ్యాన్‌లో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి, అతన్ని రక్షించడానికి బావిలోకి దిగిన ఒక గ్రామస్తుడు కూడా ప్రాణాలు కోల్పోయారు.

**ఆలయ దర్శనం కోసం వెళ్లి..**

ఉజ్జయిని జిల్లాలోని ఉన్హెల్ నుంచి నీముచ్ జిల్లాలోని మానస ప్రాంతంలో ఉన్న అంతర్రీ మాత ఆలయాన్ని సందర్శించడానికి వెళ్తున్న వ్యాన్‌లో 11 మందికి పైగా ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన మూడేళ్ల బాలికతో సహా నలుగురిని సురక్షితంగా రక్షించి మాండ్‌సౌర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఘటన గురించి సమాచారం అందిన వెంటనే ఉప ముఖ్యమంత్రి జగదీష్ దేవ్డా, కలెక్టర్ అదితి గార్గ్, ఎస్పీ అభిషేక్ ఆనంద్, అదనపు ఎస్పీ గౌతమ్ సోలంకి, ఎస్డీఓపీ నరేంద్ర సోలంకి ఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు వేగంగా జరుగుతున్నాయి. డ్రైవర్ వ్యాన్ పై నియంత్రణ కోల్పోయిన క్రమంలోనే ఇలా జరిగిందని అధికారులు చెబుతున్నారు.

# కర్రెగుట్టలో మావోయిస్టుల గుహ.. 1000 మంది ఉండేలా నీటి సౌకర్యం..

**చర్ల:** తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ మధ్య ఆపరేషన్ కర్రె గుట్టల్లో భాగంగా భద్రతా బలగాలు కీలక ముందడుగు వేశాయి. ఐదు రోజుల సెర్చ్ ఆపరేషన్‌లో తాజాగా మావోయిస్టుల కీలక స్థావరమైన బంకర్‌ను బలగాలు గుర్తించాయి. ఈ గుహ గురించి కీలక విషయాలను వెల్లడించాయి. వివరాల ప్రకారం.. కర్రెగుట్టలో మావోయిస్టుల బంకర్(గుహ)ను భద్రతా బలగాలు గుర్తించాయి. ఇక, ఆ గుహలో దాదాపు 1000 మంది సురక్షితంగా ఉండేలా ప్రదేశం ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. గుహలో నీటి సౌకర్యం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. అయితే, భద్రతా బలగాల రాకను పసిగట్టిన మావోయిస్టులు.. అక్కడి నుంచి మకాం మార్చినట్టు సమాచారం. మరోవైపు.. కర్రె గుట్టలో అనేక గుహలు ఉండటంతో భద్రతా బలగాలకు సవాళ్లు ఎదరవుతున్నాయి. తాజాగా బంకర్(గుహ)కు సంబంధించి వీడియోలను భద్రతా బలగాలు విడుదల చేశాయి. ఇదిలా ఉండగా.. కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు ఐదో రోజు కూంబింగ్ కొనసాగించాయి.



సాయంత్రం 4 గంటలు కాగానే చీకటి పడటం.. 5 అడుగుల దూరంలో మనిషి కూడా కనిపించనంత దట్టమైన అడవి ఉండటంతో ఈ ప్రాంతాన్ని మావోయిస్టులు తమకు అత్యంత సురక్షితంగా భావిస్తారు. ఇలాంటి చోట ఆపరేషన్ బలగాలకు కత్తిమీద సాముగా మారింది. గల్గం అడవుల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలి ఒక డీఆర్‌జీ జవాన్‌కు గాయాలు కాగా బీజాపూర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ములుగు జిల్లా వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలుకొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగుతోంది. రుద్రారం వరకు 90 కి.మీ. పొడవున ఉన్న కర్రెగుట్టలను తమ అధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడ పడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటి వరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# ఇరాన్ నౌకాశ్రయంలో పేలుళ్లు..

ఇరాన్‌లోని అత్యాధునిక షాహిద్ రజాయీ నౌకాశ్రయంలో శనివారం సంభవించిన భారీ పేలుళ్లలో మృతిచెందిన వారి సంఖ్య 28కి పెరిగింది. ఈ ఘటనలో సుమారు 750 మందికిపైగా గాయపడ్డారు. పేలుడులో పెద్దఎత్తున చెలరేగిన మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. దాదాపు 10 గంటలకుపైగా శ్రమించి మంటలను ఆర్పాల్సి వచ్చింది. సహాయక చర్యల్లో మొత్తం నాలుగు ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ పాల్గొన్నాయని హెర్మోజ్గాన్ రెడ్ క్రెసెంట్ సొసైటీ చీఫ్ ముక్తార్ సలాహ్‌షోర్ చెప్పారు. చాలా కంటెయినర్లు పేలడంవల్ల ఈ దుర్ఘటన జరిగిందని హెర్మోజ్గాన్ ప్రావిన్స్ క్రైసిస్ మేనేజ్‌మెంట్ అథారిటీ చీఫ్ మెహ్రద్ద్ హస్సన్ జడేహ్ చెప్పారు. గాయపడిన వారు వేర్వేరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇరాన్‌లోని అతిపెద్ద నౌకాశ్రయంలో ఈ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఒక భవనం నేలకూలింది. దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది. పేలుడు నేపథ్యంలో ఘటనాస్థలానికి సమీపంలో ఉన్న పాఠశాలలు, కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేశారు. అయితే ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ఇప్పటికే స్పష్టంచేశారు. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని కంటెయినర్లు పేలడంతో ప్రమాదం జరిగిందని స్థానిక విపత్తు నిర్వహణ అధికారి మెహర్దాద్ హసన్జాదే చెప్పారు. ఈ ఘటనకు అసలు కారణాలు తెలియాల్సి ఉందన్నారు. పేలుళ్లకు కారణం తెలుసుకోవడం కోసం దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. అయితే క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

## ఎనీటైమ్.. ఎనీవేర్..: ఇండియన్ నేవీ

**న్యూఢిల్లీ:**



ఎనీటైమ్(ఎప్పుడైనా).. ఎనీవేర్(ఎక్కడైనా).. ఎనీహౌ(ఏమైనా సరే) సందేశం పంపింది ఇండియన్ నేవీ. పెహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ పై కఠినమైన ఆంక్షలకు సిద్ధమైన భారత్.. ఆ మేరకు చర్యలను వేగవంతం చేసింది. అయితే పాకిస్తాన్ మాత్రం సరిహద్దుల్లో కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. భారత ఆర్మీని రెచ్చగొట్టే ప్రయత్నంలో భాగంగా ఎల్‌ఓసీ(నియంత్రణ రేఖ) వెంబడి పాకిస్తాన్ పదేపదే కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. ఈ దాడులను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతూ పాకిస్తాన్ దుశ్చర్యలపై ఓ కన్నేసి ఉంచింది. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ఇంకా ఏమైనా హద్దు మీరితే గట్టిగానే బదులివ్వడానికి భారత్ సిద్ధమైంది. దీనిలో భాగంగా భారత యుద్ధనౌకలు అరేబియా సముద్రంలో సైనిక విన్యాసాలను ఆరంభించాయి. ఏ క్షణంలోనైనా పాకిస్తాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న క్రమంలో నేవీ సిద్ధమైంది. లాంగ్ రేంజ్ కచ్చితమైన దాడులకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు నేవీ స్పష్టం చేసింది. దేశ ప్రయోజనాలను కాపాడటానికి తాము యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఇండియన్ నేవీ.. పాకిస్తాన్ కు హెచ్చరికలు పంపింది. ఎనీటైమ్.. ఎనీవేర్.. ఎనీహౌ అంటూ నేవీ తన 'ఎక్స్' ద్వారా ఒక మెస్సేజ్ ను పంపింది. గత మంగళవారం(ఏప్రిల్ 22వ తేదీ) పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో టూరిస్టులు 26మంది వరకూ ప్రాణాలు కోల్పోయారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. పాకిస్తాన్ సహకారంతోనే ఉగ్రదాడులు జరుగుతున్నాయని పసిగట్టిన భారత్.. అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ మెస్సేజ్ పంపింది. సింధూ జలాలను నిలిపివేతతో పాటు పాకిస్తాన్ జాతీయులు దేశం నుంచి విడిచి వెళ్లిపోవాలని ఆంక్షలు విధించింది.

## సీఎం సార్.. మీరు నిజంగా 'పాకిస్తాన్ రత్న'



**బెంగళూరు:** పాకిస్తాన్‌తో యుద్ధం చేయాల్సిన అవసరం ఇప్పుడు లేదని. భారత్ శాంతిప్రియ దేశం. కశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు చనిపోవడానికి దేశ అంతర్గత భద్రత, ఇంటెలిజెన్స్ శాఖల వైఫల్యమే కారణమని సిద్ధరామయ్య ఆరోపించారు. వేలాది మంది పర్యాటకులు సంచరించే స్థలంలో వారికి తగిన భద్రతను కల్పించాల్సిందన్నారు. ఆ భద్రత లేనందునే ఈ ఘోరం జరిగిందన్నారు. భద్రత ఉందనుకొని ప్రజలు కశ్మీరుకు వెళ్లి మృత్యువాత పడ్డారని దుయ్యబట్టారు. ఇప్పుడు ఎలాంటి చర్యలు తీసుకున్నా పోయిన ప్రాణాలను వెనక్కు తెచ్చివ్వగలరా అని ప్రధాని మోదీని విమర్శించారు. సిద్ధరామయ్య.

**మీరు నిజంగా 'పాకిస్తాన్ రత్న'**

దీనిపై కర్ణాటక బీజేపీ తీవ్రంగా మండిపడింది. పాకిస్తాన్ లో , పాకిస్తాన్ బోర్డర్ లో సిద్ధరామయ్య పేరు మారుమ్రోగుతోంది. ' మీరు పాకిస్తాన్ రత్న' కర్ణాటక బీజేపీ ధ్వజమెత్తింది. మన దేశానికి తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గురించి ప్రస్తావించిన బీజేపీ చీఫ్ బీవై విజయేంద్రన్... పాకిస్తాన్ కు అనుకూలంగా సింధు జల ఒప్పందంపై సంతకం చేసినప్పుడు పాకిస్తాన్ చాలా సంతోషం ఉంది. కాబట్టే అప్పుడు రావల్పిండి వీధ/ల్లో నెహ్రూను ఓపెన్ జీప్ లో తీసుకెళ్లారు. పాకిస్తాన్ లో ఓపెన్ జీప్ లో తిప్పబడే భారత దేశ తదుపరి రాజకీయ నేత మీరు అవుతారా సిద్ధరామయ్య అవుతారా? అని ప్రశ్నించారు బీజేపీ చీఫ్

**ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా?**

ఒక సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఏం మాట్లాడుతున్నారో తెలుస్తుందా అంటూ కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్ప విమర్శించారు. ' మనదేశం అంతా ఒక్కటిగా ఉండాల్సిన సమయంలో ఈ తరహ మాటాలేమిటి.. అసలు వాస్తవ పరిస్థితులు ఏమిటో అర్థం చేసుకోవాలి. మీకు సీఎంగా ఇచ్చే ఫేర్ వెల్ పార్టీ కాదు ఇది. మీ వ్యాఖ్యలు కచ్చితంగా అభ్యంతరకరమే. మీరు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు యడ్యూరప్ప.

## భారతీయుడి రక్తం మరిగిపోతుంది..



**ఢిల్లీ:** జమ్ముకశ్మీర్‌లో పహల్గాం దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందన్నారు ప్రధాని నరేంద్ర మోదీ. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన.. వారు ఊహించని శిక్ష పడుతుందని హెచ్చరించారు. అలాగే, కశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూడలేకనే ఉగ్రవాద సూత్రదారులు దాడులు చేశారని మోదీ ఆరోపించారు. ప్రధాని మోదీ ఈరోజు మన్ కీ బాత్‌లో మాట్లాడుతూ..'కశ్మీర్‌ను నాశనం చేసేందుకే ఉగ్రవాదుల దాడి జరిగింది. కశ్మీర్‌లో అభివృద్ధి వేగం పెరిగింది, టూరిస్టులు సంఖ్య పెరిగి ఆదాయం వృద్ధి చెందింది. దీన్ని ఓర్వలేక దాడులు చేస్తున్నారు. ఈ దాడి ఘటన తర్వాత ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది. ప్రపంచం భారతదేశం పక్షాన నిలుస్తోంది. ప్రపంచం మొత్తం 140 కోట్ల భారతీయులతో కలిసి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మా పోరాటానికి మద్దతుగా ఉంది. బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. ఈ దాడి సూత్రధారులకు కఠినమైన, వారు ఊహించని శిక్ష పడుతుంది. భారత్‌లోని ప్రజల ఆగ్రహం ప్రపంచం మొత్తంలో ప్రతిఫలిస్తోంది. ప్రపంచ నాయకులు ఫోన్ చేసి, లేఖలు రాసి, సందేశాలు పంపి తమ సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రదాడిని గట్టిగా ఖండించారు. మనం సంకల్పాన్ని బలపర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు మన సంకల్పాన్ని బలోపేతం చేయాలి. దేశం ఇప్పుడు ఏకతాటిపై మాట్లాడుతోంది. ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో ఏకతా శక్తి అవసరం. ఉగ్రవాదానికి ప్రోత్సాహం ఇస్తున్న శక్తులు కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనుకుంటున్నాయి. దేశం ఐకమత్యమే మన విజయానికి ఆధారం. పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల మూర?త్వాన్ని, నిస్సహాయతను చూపిస్తుంది. 22 ఏప్రిల్ పహల్గాం ఉగ్రదాడి ప్రతీ భారతీయుడి మనసును కలచివేసింది. ప్రతీ రాష్ట్రం, ప్రతీ భాషకు చెందిన వారు బాధిత కుటుంబాల కష్టాన్ని తలచుకుంటున్నారు. ప్రతీ భారతీయుడి గుండె ఉగ్ర దాడి

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.